

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.

బాధితురాలికి స్నేహితుల ఆర్థికసాయం

నవతెలంగాణ-నర్సంపేట



దురదృష్టవశాత్తు భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న స్నేహితురాలికి అండగా మేమున్నామంటూ తన చిన్ననాటి స్నేహితులు అపన్నహస్తం అందించారు. శనివారం పట్టణానికి చెందిన బాధితురాలు మర్రి స్వాతి తన ఇద్దరు ఆడపిల్లల భవిష్యత్తు కోసం పదవ తరగతి స్నేహితులు 50వేలు అందించారు. భవిష్యత్తులోనూ వీలైన సహకారం అందిస్తామని వారు తెలిపారు. తమ విద్యార్థులు జాయిన్ హ్యాండ్స్ ఫౌండే షన్‌గా ఏర్పడి చక్కటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారి ఉపాధ్యాయులు కాసుల రవికుమార్ అభినందించారు. కార్యక్రమంలో గుండం రంజిత్, మనోజ్ కుమార్, నాగరాజు, తొగరు రాజులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా ఎదగాలి

-ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి



చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా అభివద్ధి సాధించా లని ఎర్రబెల్లి ప్రదీప్‌రావు చారిటబుల్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్‌రావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సహకారంతో ప్రదీప్ రావు తనయుడు, ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్‌రావు పర్వతగిరి మండల కేంద్రంలో ముగ్గురికి స్టాల్ క్యాంటిన్ బండి, సామాగ్రి పంపిణీ చేసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పర్వతగిరి గ్రామంలో తమ తండ్రి సహకారంతో పేదలకు పంపిణీ చేయటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోనె విజయలక్ష్మి సంపత్, కంటేం ఏకాంతం, బాసాని సత్యం, బొట్ల మధు, చెన్నూరి బుచ్చం, పెండ్యాల నవీన్, నీరటి సంపత్, పుల్లూరి రాజు, రమేష్ పాల్గొన్నారు.

డీలిమిటేషన్‌పై సర్వత్రా ఉత్కంఠ

ఉమ్మడి వరంగల్‌లో రెండు నియోజకవర్గాల పెంపు
వర్ధన్నపేటపై అందరి నజర్
మారనున్న రిజర్వేషన్లు..
మహబూబాబాద్ జనరల్ అయితే..
ఊహాగానాలతో గందరగోళం..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే డిలిమిటేషన్‌పై రాజకీయ వర్గాల్లో విస్తృతస్థాయిలో చర్చ జరుగుతుంది. ప్రస్తుతం 12అసెంబ్లీ నియోజకవర్గాలుండగా, తాజాగా మరో రెండు నియోజకవర్గాలు పెరుగుతాయన్న అంచనాలున్నాయి. డీలిమిటేషన్‌లో భాగంగా జిల్లాల్లో వున్న మండలాలన్ని ఒకే జిల్లాలోని నియోజకవర్గాల్లో సర్దుబాటు చేస్తారన్న ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా నియోజకవర్గాల రిజర్వేషన్లు కూడా మారే అవకాశముందంటున్నారు. ఏదేమైనా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయనే ప్రచారంతో ఆశావహులు డిలిమిటేషన్‌పై ఆరా తీస్తున్నారు.

రెండు నియోజకవర్గాల పెంపు..


డీలిమిటేషన్ జరిగితే ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయని ప్రచారం జరుగుతుంది. ఇందులో ప్రధానంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని మండలాల ఆధారంగానే ఒక నియోజకవర్గం నగరంలో పెరిగే అవకాశముందంటున్నారు. ఇందులో కాజీపేట నగరాన్ని నియోజకవర్గంగా చేసే అవకాశముందని భావిస్తున్నారు. లేనిపక్షంలో ధర్మసాగర్ లేదా హసన్‌పర్తి కేంద్రంగా కొత్త నియోజకవర్గం పెరిగే ఛాన్స్ వుందంటు న్నారు. నగరంలో ఆవిర్భవించే కొత్త నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వ్ చేసే అవకాశ ముందంటున్నారు. ఇదిలావుంటే ములుగు, నర్సంపేట, మహబూబాబాద్ నియోజకవర్గాల మధ్య ఒక కొత్త నియోజకవర్గం ఏర్పడే అవకాశముంది. దీంతో నియోజక వర్గాల రిజర్వేషన్లు మార నున్నాయి.

మారనున్న రిజర్వేషన్లు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12శాసనసభ నియోజకవర్గాలతో పాటు 2 కొత్త నియోజకవర్గాలు ఏర్పడుతుండడంతో నియోజకవర్గాల రిజర్వేషన్లు కూడా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్‌తో వుంది. డీలిమిటేషన్‌లో వర్ధన్నపేట నియోజకవర్గం జనరల్‌కు కేటాయించే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా మహబూబాబాద్ నియోజకవర్గాన్ని కూడా జనరల్ చేసే అవకాశముందంటున్నారు. ములుగు నియోజకవర్గాన్ని కూడా జనరల్ చేయాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇదిలావుంటే డీలిమిటేషన్‌లో మండలాల మార్పులతో నర్సంపేట నియోజకవర్గాన్ని ఎస్టీలకు కేటాయించే అవకాశముందంటున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్‌డ్‌గానే వుంటుదని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. వర్ధన్నపేట, ములుగు, మహబూబాబాద్ నియోజకవర్గాలు జనరల్ స్థానాలుగా మార్చే ఛాన్స్ వుందంటే రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.

వర్ధన్నపేటపై నజర్..

ప్రస్తుతం ఎస్సీ రిజర్వ్‌డ్‌గా వున్న వర్ధన్నపేట నియోజకవర్గం జనరల్‌గా మార్చే ఛాన్స్ వుందని ఒకవైపు ప్రచారం జరుగుతుండగానే ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్‌లు తరుచూ పర్యటిస్తుండడం పట్ల సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పార్టీ సమావేశాల్లోనూ ఈ ఇద్దరూ నేతలు పాల్గొంటుండడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ నుండి డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు కూడా జనరల్ స్థానంగా మారితే పోటీ చేసే అవకాశముంటుంది. ప్రస్తుతం స్వర్ణ వరంగల్ డిసిసి అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.



మహబూబాబాద్ జనరల్ అయితే..

మహబూబాబాద్ ఎస్టీ నియోజకవర్గంగా వుండగా డీలిమిటేషన్‌లో జనరల్ స్థానంగా మార్చుతారన్న ప్రచారం జరుగుతుంది. మహబూబాబాద్ జనరల్ స్థానంగా మారితే సీఎం సలహాదారులు వేంనరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి కుటుంబసభ్యులు ఈ నియోజక వర్గం నుండి పోటీ చేసే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతుంది. డీసీసీ అధ్యక్షులు భరత్‌చంద‌ర్‌రెడ్డికి పోటీ ఛాన్స్ వుంటుంది.



ఊహాగానాలతో గందరగోళం..

డీలిమిటేషన్‌పై ఒకవైపు జాతీయ స్థాయిలో చర్చ సాగుతుండగానే క్షేత్రస్థాయిలోనూ కొత్తగా ఏర్పడే నియోజకవర్గాలు, మారనున్న రిజర్వేషన్లపై ఊహగానాలు వినిపిస్తుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సర్వత్రా ప్రజలు డీలిమిటేషన్‌పై చర్చించుకోవడం ఆసక్తికరంగా మారింది.



దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం దివ్యాంగులకు, వయోవృద్ధులకు నిర్వహించిన ప్రత్యేక ప్రజవాణిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పాల్గొని దివ్యాంగుల సమస్యలపై వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్‌కి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా,అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, డిఆర్‌డిఓ కౌసల్యదేవి డిడబ్ల్యుఓబి. రాజమణి పాల్గొని దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం దరఖాస్తులు (09) రాగా అవి డిఆర్డిఓ- 04డి డబ్ల్యుఓ-02,జడ్పీ సీఈవో-03,దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ గ్రీవెన్స్‌కి దివ్యాంగులు జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చి దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తును సంబంధిత శాఖలకి ఎండార్స్ చేస్తూ వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ గ్రీవెన్స్‌కు సంబంధించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు, వయోవద్ధుల జిల్లా కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



టీడీపీ ద్వారానే మహిళల్లో చైతన్యం

నియోజవర్గ ఇన్‌చార్జి చాడ మరియాసురేఖ

నవతెలంగాణ-వర్ధన్నపేట

టీడీపీ ద్వారానే మహిళల్లో చైతన్యం వచ్చిందని టీడీపీ వర్ధన్నపేట నియోజవర్గ ఇన్‌చార్జి చాడ మరియాసురేఖ అన్నారు. శనివారం మండలంలోని ఇల్లంద గ్రామంలో టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మరియాసురేఖ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని,మహిళలకు సమాన హక్కులతో పాటు ప్రజలలో చైతన్యవంతం చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో టీడీపీ పూర్వ వైభవం వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు వాణిజ్య సెల్ అధ్యక్షులు ఎలగందుల రవీందర్ గుప్తా డివిజన్ అధ్యక్షులు కటకం కుమార్‌స్వామిమండల నాయకులు మునుకుంట్ల దేవేందర్, బంక సందీప్, ఐనవోలు మండల నాయకులు ఆరూరి కుమార్ స్వామి చాడ కరుణాకర్‌చ రమేష్ సృజిత్, ఏలియా, కంచర్ల బాబు, వేణు, ఎండీ అఫ్జల్‌కుమార్, ఎల్లయ్య పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును ప్రవేశపెట్టాలి

ఏప్రిల్ 2న బీసీ పోరు గర్జన జయప్రదం చేయండి

నవతెలంగాణ-నర్సంపేట

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జీ డ్యాగల్ శ్రీనివాస్ కోరారు. శనివారం పట్టణంలో బీసీపోరు గర్జన కరపత్రాలన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేయడానికి కేంద్రం పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టాలన్నారు. బీసీలు చేసిన పోరాటాలతో రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి బీసీలు 56శాతం ఉన్నట్లు లెక్క లేల్చిందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి 42శాతం రిజర్వేషన్ పెంచుతూ చట్టం చేసి కేంద్రానికి పంపించిందన్నారు. బీజేపీకి బీసీలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే చట్టం తీసుకరావాలన్నారు.తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్‌లో చేర్చి ఆమోదం చేయాలన్నారు. ప్రధాని మోడీ బీసీ అయినప్పటికీ ఏమాత్రం బీసీలకు ఉపయోగకరంగా లేదని విమర్శించారు. 11యేండ్ల పాలనలో కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించింది లేదన్నారు. కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచలేదని జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్ పెంచలేదని, చట్ట సభలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించలేదన్నారు. మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించలేదన్నారు. బీసీ ఉద్యోగులకు పదోన్నతిలో బీసీ రిజర్వేషన్‌లను కల్పించలేదన్నారు. బీసీలపై విధించిన క్రిమిలేయర్ రద్దు చేయలేదన్నారు. ఏప్రిల్ 2న బీసీలు అత్యధికంగా కదిలొచ్చి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేపటనున్న ఆందోళనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, కార్యదర్శి సంగెం రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్, ప్రచార కార్యదర్శి పృథ్వీరాజ్, మారపాక రమేష్, పిట్టల సురేందర్, సంకటి శ్రీనివాస్, కడారి సురేష్, దాసరి సాయికుమార్, కందికొండ సదయ్య పాల్గొన్నారు.

బస్ సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనరాణి

నవతెలంగాణ-పర్వతగిరి

నర్సంపేట-తొర్రూరు బస్సు ఉదయం 8గంటలకు అన్నారం షరీఫ్, సోమారం, కొండాపురం, ఊకల్, గట్టికల్, సన్నూర్‌ల మీదుగా తొర్రూరు డిపోను చేరుకునే బస్ సర్వీస్ (షటిల్)ను అయా గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసూన రాణి తెలిపారు. ఈ బస్ సాయంత్రం 6గంటలకు తొర్రూరు నుండి ఇదే రూట్‌లో వస్తుందని, ప్రముఖ పురాతన సన్నూరు వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వున్నందున సన్నూరు మీదుగా బస్సు రోజుకు రెండు ట్రిప్‌లు నడుస్తుందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు, భక్తులు అందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు నర్సంపేట డిపో మేనేజర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దేశ సమైక్యతకే రాహుల్ భారత్ జోడో యాత్ర

- కుల మతాలతో దేశాన్ని విభజించే కుట్ర
- కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

నవతెలంగాణ-కాశిబుగ్గ



దేశ సమైక్యత కోసమే రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర చేపట్టారని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. శనివారం కాశిబుగ్గ సమీపంలోని రాంకీలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ందర్భంగా డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ పిసిసి ఆదేశాల మేరకు ఏప్రిల్ 2నుండి జైభీమ్, జైబాపు, జైసంవిధాన్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాల పరిధిలోని మండలాల వారీగా కోఆర్డినేటర్లను నియమించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించాలన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా కాంగ్రెస్ పార్టీ పేద వర్గాల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. దేశంలో కొన్ని పార్టీలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తిరగరాసేందుకు ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. దేశాన్ని కుల మతాలుగా విభజించి ఎలాగైనా అధికారంలో ఉండాలన్నదే ఆ పార్టీ లక్ష్యం అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల శవాలపై రాజకీయ పునాదులు ఏర్పరచుకున్న పార్టీ మరొకటని విమర్శించారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు మరో పార్టీలో లేవని అన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగనన చేపట్టారని గుర్తు చేశారు. దేశ స్వాతంత్రం కోసం అహింసా పద్ధతిలో పోరాడి స్వాతంత్రాన్ని సంపాదించిన గాంధీ కంటే గాడ్సేనే గొప్పవాడని చెప్పేందుకు కొంతమంది ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి ఇంటింటికి తిరుగుతూ నిజా నిజాలు తెలపాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కురివి పరమేష్, మాజీ కార్పొరేటర్లు తత్తారి లక్ష్మణ్, దామెర సర్వేశం, బిల్ల శ్రీకాంత్ సీనియర్ నాయకులు జన్ను రవి, గోరంటాల రాజు, చాగంటి శ్రీనివాస్, కోదాటి అనిల్, సందెల దామోదర్, కరాటే ప్రభాకర్, జింజిరాల వేణు, శ్రీనివాస్, వరుణ్, బాలరాజు, నటరాజు, వేణు, చిరంజీవి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

'దొంతి'కి మంత్రివర్గ విస్తరణలో అవకాశమివ్వాలి

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ

నవతెలంగాణ-నర్సంపేట



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇవ్వాలని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ కోరారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్వతమ్మ మాట్లాడారు. కాంగ్రెస్‌లో సీనియర్ నాయకుడు నిబద్ధతకు నిదర్శమైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. 40 యేండ్లగా కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన మాధవరెడ్డి నర్సంపేటలో మొట్టమొదటి సారిగా చేతి గుర్తుపై గెలిచి కాంగ్రెస్ జెండాను ఎగరవేశారని తెలిపారు. అమినాబాద్ సర్పంచ్‌గా రాజకీయ ప్రస్తావనాన్ని మొదలుపెట్టిన దొంతి సొసైటీ చైర్మన్, డీసీసీబీ చైర్మన్‌గా, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా, సీసీసీ, ఏఐసీసీ సభ్యులుగా పదవుల్లో కొనసాగి కాంగ్రెస్ బలోపేతానికి విశేషంగా కృషి చేశాడడన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ దొంతి సేవలను, సీనియారిటీని గుర్తించి మంత్రివర్గంలో చోటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నర్సంపేట బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రామదేవి, జిల్లా మహిళా కాంగ్రెస్ కోఆర్డినేటర్ కోతి మమత, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మబాయ్, నర్సంపేట, నల్లబెల్లి మండల అధ్యక్షులురాలు సిల్వూర్ జ్యోతి, ఉపాధ్యక్షురాలు గట్ల కల్పన తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ మృతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి అనుమానస్పదంగా ఉన్నందున తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని కేవీపీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్ డిమాండ్ చేశారు. శనివారం రంగశాయిపేట జంక్షన్ సమీపంలో కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉసిల్ల కుమార్ అధ్యక్షతన జరగగా, ఆరూరి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రముఖ మేధావి ఇంటలెక్చువల్ పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం అనేక అనుమానాలకు దారితీస్తుందని ప్రవీణ్ కుటుంబ సభ్యులు క్రైస్తవ పాస్టర్లు వెల్లడిస్తున్న అనుమానల నేపథ్యంలో సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలన్నారు. ప్రవీణ్ మృతి పట్ల కెవిపిఎస్ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొంగర వరుణ్ కుమార్ నాయకులు సింగారపు సుమన్, దరిపెల్లి కుమార్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుడికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని అశోక్‌నగర్ గ్రామానికి చెందిన బాధితుడు శీలం దేవేందర్‌కు శనివారం రూ.లక్షా20వేల విలుగ వల రెండు చెక్కులను నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్, వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఎల్లి శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ జాడి అచ్యుత్, ఏఎంసీ డైరెక్టర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి, బీసీ సెల్ గ్రామ పార్టీ అధ్యక్షులు కదురు సారయ్య, మాజీ వార్డ్‌మెంబర్ పొనుగోటి ప్రవీణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునిధర్, గ్రామ కార్యదర్శి కర్ర రాజేందర్, యూత్ అధ్యక్షులు దొడ్డ మురళి, జాడి కిరణ్, కర్రి మల్లయ్య పెంశెట్టి రత్నసాగర్, కదురు ఉప్పలయ్య పాల్గొన్నారు.



ఐద్వా ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు తోఫా అందజేత

నవతెలంగాణ-కాశిబుగ్గ

రంజాన్ పండగ సందర్భంగా మహిళలకు ఐద్వా వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏసిరెడ్డినగర్ రఘునాథ్ భవన్‌లో తోఫా అందించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఎండి జరీనా, ఠాగూర్ భవాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా మతసామరస్యానికి ప్రత్యేకగా రంజాన్ పండగ జరుగుతుందన్నారు. ముస్లిం మహిళలు రోజా వేళలో ఉపవాసాలు ఉంటూ అన్ని కుటుంబాలను కలుపుకొని తమ సమస్యలలో పాలుపంచుకుంటారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన ఆరోగ్యారెంటీలలో భాగంగా గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎండి ఫర్హానా బేగం, ఎండి జహీదా బేగం, యాకూబి, రెహ్మాన్, సర్వర్ బి, కరిష్మా మైముదా, సైదాబీ, ఫర్దన బేగం, దివ్య, తదితరులు పాల్గొన్నారు.



సొసైటీ అభివృద్ధికి మరింత కషి చేస్తాం

పర్వతగిరి సొసైటీ చైర్మన్ ఎం.మనోజ్ కుమార్

- సొసైటీ వార్షిక సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి సొసైటీ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని సొసైటీ చైర్మన్ ఎం.మనోజ్ కుమార్ తెలిపారు.మండలం లోని కల్లెడ లోని సొసైటీ కార్యాలయంలో శనివారం వార్షిక మహాజన సర్వ సభ్యసభ సమావేశంను సొసైటీ చైర్మన్ యం.మనోజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సమావేశంలో పాలక మండలి సభ్యులు అందరూ ఆమోదం తెలిపి జయప్రదం చేసినందుకు ఆయన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కేసీటీసీ ప్రిన్సిపాల్ ఎల్. యాకుబ్, సంఘ పాలక వర్గ డైరెక్టర్‌లు బోట్ల మరియమ్మ, జూల్లపెల్లి గంగాధర్ రావు, దారావత్ యాక్య వడ్డె లక్ష్మయ్య, తాళ్లపెల్లి సంపత్, చిర్ర లక్ష్మీ బాయి, దొమ్మటి లక్ష్మి నారాయణ, సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సీఈఓ చింతకాయల సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్‌లో సంగెం జట్టుకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాక గ్రామంలో మండల స్థాయి కల్చరల్ అండ్ యూత్ స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం సందర్భంగా దాతల సహకారంతో నిర్వహించిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో కొంకపాక-సంగెం జట్టులు పోటీ పడగా గా సంగెం మండల జట్టు విజయం సాధించి ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్నారు. మొదటి బహుమతి (దాత) రాయబారపు వివేక్ చేతుల మీదుగా సంగెం జట్టుకు నగదుగా రూ.లు15000, షీల్డ్‌ను ప్రదానం చేశారు. రెండో బహుమతి కొంకపాక జట్టుకు దాతలు మాజీ ఎంపీటీసీ కరిమిల్ల మోహన్‌రావు, చిట్టిమల్ల వెంకటేశ్వర్లు కొయ్యాడ రాజు, బొక్కల ప్రమోద్ అలకుంట దేవేందర్ పలువురు దాతల సహకారంతో రూ.10000వేల నగదుతో పాటు షీల్డ్‌ను అందజేశారు.

ఏప్రిల్ 4న పరకాలలో జాబ్ మేళా : సీఐ



నవతెలంగాణ-శాయంపేట

ఏప్రిల్ 4వ తేదిన పరకాలలోని లలిత కన్వేన్షన్‌హాల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకా శ్‌రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనా రాయణరావుల ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు శాయం పేట సీఐ రంజిత్‌రావు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువత మీ సర్టిఫికెట్ల తో జాబ్‌మేళాలో పాల్గొని మీకున్న నైపుణ్యాలతో ఉద్యోగాలు పొందాలని సూచించారు. జాబ్ మేళా ఒక్కరోజు మాత్రమే ఉంటుందని యువతీయువకులు అధికసంఖ్యలో హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రొవిజినల్ మెరిట్ జాబితా ప్రదర్శన

నవతెలంగాణ-సుబేదారి

జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా జిల్లాలో ఖాళీగా ఉన్న 13 మిడ్ లెవెల్ హెల్త్‌కేర్ ప్రొవైడర్ పోస్టులకు 470మంది దరఖాస్తు చేసుకున్నారని స్క్రూటిని చేసి ప్రొవిజినల్ మెరిట్ జాబితాను ప్రదర్శించినట్లు డీఎంహెచ్‌ఓ అప్పయ్య తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దరఖాస్తులను పరిశీలించి మెరిట్ జాబితాను హనుమకొండ కలెక్టరేట్ (ఐడిఓసి) లో రెండవ అంతస్తులోని డీఎంహెచ్‌ఓకార్యాలయం-ఎస్16లో నోటీస్ బోర్డుపై, hanumakonda.telangana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఈ జాబితాపై ఎవరికైనా తమ అభ్యంతరాలు ఉంటే ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో లిఖిత పూర్వకంగా సమర్పించాలన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడిగా బొచ్చు కళ్యాణ్



నవతెలంగాణ-పరకాల

హనుమకొండ జిల్లా మూడో మహాసభ సందర్భంగా బొచ్చు కళ్యాణ్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ నా కు జిల్లా ఉపాధ్యక్షులు సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని జిల్లాలో విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాటం చేస్తారని నాకు మళ్ళీ అవకాశం కల్పించిన నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోవాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేస్తే నెలలు గడిచినా కనీస సమాచారం ఇవ్వని యూనివర్సిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. తిరుపతి డిమాండ్ చేశారు. సామాన్యులకు సమాచారం ఇవ్వడం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సమాచార హక్కుచట్టాన్ని 2005 ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని సమాచారం కోరిన నెలరోజుల్లోపు సమాచారం ఇవ్వాలని చట్టం చెబుతున్నా అవేమీ పట్టించుకోకుండా ఇచ్చిన దరఖాస్తులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆర్టిఏ దరఖాస్తుల పట్ల యూనివర్సిటీ అధికారుల పర్యవేక్షణకరువైందని, సమాచారం కోరిన తర్వాత ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తూ, ఆర్టిఏ చట్టాన్ని పాటించని అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని తిరుపతి డిమాండ్ చేశారు.

ఏకశిల ప్రైమ్‌లో ముందస్తు ఉగాది వేడుకలు



నవతెలంగాణ-దామెర

దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో కొత్త ఆశయాలతో కొత్త లక్ష్యాలతో విద్యార్థులు ముందడుగు వేయాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో సాంప్రదాయబద్ధంగా మామిడితోరణాల అలంకరణతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇంచార్జ్ విజయ్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఐనవోలు మల్లికార్జునస్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ-ఐనవోలు

ప్రముఖ ఐనవోలు మల్లికార్జునస్వామి దేవాలయ హుండీ లెక్కింపు శనివారం నిర్వహించారు. 2025 మార్చి 4 నుండి 29వ తేదీ వరకు 25 రోజులకు గాను రూ.25,96,561లు హుండీ ద్వారా రాగా వివిధ ఆర్జీత సేవ టిక్కెట్ల ద్వారా రూ.96,29,000లు ఆదాయం సమకూరింది. మొత్తం రూ. రూ.1,22,25,561లు ఆదాయం వచ్చింది. హుండీలో వచ్చిన మిశ్రమ వెండి బంగారం సీల్ చేసి తిరిగి హుండీలో భద్రపరిచారు. ఈ లెక్కింపులో ఎండోమెంట్ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి.అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈవో నాగేశ్వర్‌రావు, పోలీసులు జి.పరమేశ్వరి, యాస్మిన్, శ్రీనివాస్, అర్చకసిబ్బంది, ఒగ్గు పూజారులు మజ్జిగ మహేందర్, అశోక్, మహబూబాబాద్ శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు లకిడే ఆగమ్మ (105) శనివారం మృతి చెందారు. ఆగమ్మకు ఒక కుమారుడు, మనవళ్లు, మనువరాళ్లు ఐదుగురు, వారి వారి సంతనాలకు కలిపి కుటుంబం మొత్తం 46 మంది ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-దామెర

దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో దామెర మండలం కొగిల్వాయి గ్రామ శివారులో శనివారం ఉదయం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ పోలీసులను చూసి పారిపోతుండగా వెంటనే అతడిని వెంబడించి పట్టుకొని విచారించగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం మెట్టుపల్లికి చెందిన యార రవికుమార్ ఇతను అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గా ఒప్పుకున్నాడు. ఈ క్రమంలో ఇసుక ట్రాక్టర్ తో సహా రవికుమార్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బస్సు ఢీకొని మహిళ మృతి



నవతెలంగాణ-దామెర

బస్సు ఢీకొని మహిళా మృతి చెందిన సంఘటన దామెర మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై కొంక అశోక్ కథనం మేరకు వివరాల్లోకి వెళితే రేగొండ మండలం కనిపర్తి గ్రామానికి చెందిన నేరెళ్ల జయలక్ష్మి (55) అనే మహిళ దామెర మండలంలోని పసరుగొండ గ్రామానికి బంధువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో శుక్రవారం సాయంత్రం పసరుగొండక్రాస్ వద్ద బస్సు కోసం వేచి ఉండగా హనుమకొండ నుండి పరకాల వైపు వెళుతున్న ఆర్‌టిసి బస్ డ్రైవర్ ముక్కెర కుమారస్వామి నిర్లక్ష్యంతో అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో మహిళా కాలు విరిగి గాయాలు కావడంతో అక్కడి ప్రయాణికులు 108కి సమాచారం అందించి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతున్న జయలక్ష్మి శనివారం మధ్యాహ్నం మరణించింది. ఆమె కుమారుడు నేరెళ్ల శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేసవిలో భూములను సారవంతం చేయాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

వేసవిలో భూములను సారవంతం చేయాలని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకం ఫీల్డ్ ఫీసిలిటేటర్ రావుల లత, మాస్టర్ ఫీల్డ్ ఫీసిలిటేటర్ వంగ రఘు అన్నారు. శనివారం మండలంలోని పెంచికలపేట గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో వారు మాట్లాడుతూ రైతులు చెరువు మట్టి కొట్టించుకోవడం ద్వారనేలలు సారవంతం చెంది పంటలో మంచి దిగుబడులు పొందుతారన్నారు. రాబోయే సీజన్ కి మేలైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలని,విత్తనం కొనుగోలు సమయంలో రసీదు తప్పకుండ తీసుకోవలని సూచించారు. మట్టి పరీక్షలు ప్రతీరైతు చేయించి భూసారానికి అనుగుణంగా పంటలు సాగుచేయాలన్నారు. కూలీలు అందరికీ మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 60 మంది రైతు రైతుకుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పరకాలను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే రేవూరి



నవతెలంగాణ-పరకాల

పరకాల పట్టణ కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను టాస్క్ అధికారులతో కలిసి సందర్శించారు. స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు పాలిటెక్నిక్ కళాశాలలోని తరగతిగదులను పరిశీలించారు. కళాశాల ప్రాంగణాన్ని సుందరీకరణ చేసి ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తానన్నారు. ఉన్నత సాంకేతిక విద్యనందించడమే కాకుండా, ఉపాధి అవకాశాలు పెంపొందే దిశగా ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సీఎం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఇప్పటికే పరకాల పట్టణ కేంద్రానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైనదని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, ప్లేస్మెంట్స్, ట్రైనింగ్ హెడ్ ప్రదీప్‌రెడ్డి, రీజినల్ సెంటర్ హెడ్ సవీన్ రెడ్డి, హనుమకొండ ఇండస్ట్రీస్ జీఎం నవీన్, ఆర్డీవో నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట రైల్వేజంక్షన్ నిర్వీర్యానికి అధికారుల కుట్రలు

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట రైల్వేజంక్షన్‌ను నిర్వీర్యం చేసేందుకు కొందరు అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ సిబ్బందిని ఇతర ప్రాంతాలకు బదిలీల పేరుతో తరలిస్తున్నారని ఇది సరికాదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కాజీపేట రైల్వే క్రూ కంట్రోల్ నుండి 185 మంది అసిస్టెంట్ డ్రైవర్లను, అసిస్టెంట్ లోకో పైలెట్స్, లోకో పైలెట్లు, గార్డులను విజయవాడ, ఇతర ప్రాంతాలకు తరలిస్తూ శుక్రవారం రైల్వే అధికారులు ఆర్డర్ విడుదల చేయడాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం కాజీపేట రైల్వే సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాజీపేటను రైల్వే డివిజన్ కేంద్రం చేయాలనే డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి కృషి చేస్తుందని, కాజీపేట రైల్వే జంక్షన్ డివిజన్ల అభివృద్ధికి కావలసిన మౌలిక వసతుల విషయాలను స్థానిక వరంగల్ ఎంపీ కడియం కావ్య నేతృత్వంలో రైల్వేశాఖకు, సికింద్రాబాద్ రైల్వే జీఎం దృష్టికి తీసుకువెళ్లి డివిజన్ అభివృద్ధికి కృషిచేస్తుండగా కొందరు అధికారులు లోపాయికారి కుట్రతో కాజీపేట రైల్వే డివిజన్ స్థాయిని తగ్గించడానికి జంక్షన్ నుండి పలు విభాగాలను తరలిస్తూ నిర్వీర్యం చేస్తున్నారన్నారు.

అందులో భాగంగానే శుక్రవారం 185 మంది రైల్వే అసిస్టెంట్ డ్రైవర్లను తరలిస్తున్నట్లు ఆర్డర్ విడుదల చేయడమన్నారు. వెంటనే బదిలీలను నిలిపివేయాలని లేదంటే స్థానిక అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, రైల్వే ట్రేడ్ యూనియన్ నాయకులతో జాయింట్ యాక్షన్‌కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమిస్తామని నాయిని రాజేందర్‌రెడ్డి హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీజేపీ నాయకులకు విజ్ఞప్తిచేస్తూ రైల్వే పరంగా కాజీపేట డివిజన్ తీసుకురావడానికి కలిసి ముందుకు రావాలని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంలోని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ల ద్వారా సహాయ సహకారాలు అందించి కాజీపేట రైల్వేజంక్షన్‌ను డివిజన్ చేయుటకు కలిసి రావాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, జిల్లా అధికార ప్రతినిధి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అంకుస్, బంక సంపత్‌యాదవ్, షేక్ అజ్గర్, ఇప్ప శ్రీకాంత్, తమ్మిడి మానస, బబ్లు, దువ్వ రాజు, దువ్వ రేవతి, గుర్రం అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులతో పారిశుధ్య పనులే చేయించాలి



నవతెలంగాణ-నయీంనగర్

మున్సిపల్ కార్మికులకు సంబంధంలేని ప్రైవేట్ పనులు అప్పగించడం వలన, పారిశుధ్య పనులు వెనుబడుతున్నాయని సీఐటీయూ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.ఉప్పలయ్య అన్నారు. హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం రాంనగర్ సుందరయ్యభవన్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.ఉప్పలయ్యలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు, జవాన్లతో పారిశుధ్య పనులు చేయించడమే కాకుండా వారికి సంబంధంలేని ప్రైవేట్ పనులు అప్పగించడం వల్ల ప్రజల ఆరోగ్యలతో ముడిపడిన పారిశుధ్య పనులు వెనకబడుతున్నాయన్నారు. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినడమే కాకుండా ప్రజల నుండి తీవ్ర అసంతృప్తిని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. మున్సిపల్ కార్మికులు, జవాన్లతో మేడారం, ఐలోని జాతర్ల పనులకు, ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూలు, జనాభా లెక్కల పనులు, స్వచ్ఛ సర్వేక్షణ్ పనులు, ప్రభుత్వ సర్వేలు, ఇతర పనులకు ఉపయోగించడం వలన, నగరంలో పారిశుధ్య పనులు కాకపోవడంతో అపవాదులు భరించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ని రకాల పనులు చేసినా కార్మికులకు వేతనాలు మాత్రం పెంచడం లేదని విమర్శించారు.

మున్సిపల్ కార్మికులకు పని భారం తగ్గించాలని, పారిశుద్ధ్యపనులు తప్ప, ఇతర పనులు అప్పచెప్పవద్దని, కనీస వేతనాలు అమలు చేయాలని లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రొంటాలకోటి, రాష్ట్ర కమిటీ సభ్యుడు యాస బాబు, సహాయ కార్యదర్శి మౌనిక, నాగరాజు, మంద చిన్ని సుజాత, సువర్ణ, రాజు, సుభద్ర, అనిల్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు : ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా/ ఎన్జీవోస్ కాలనీ

నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ10వ డివిజన్‌లోని మచిలీబజార్ నబీఖాన వద్ద డివిజన్ లో రూ.75 లక్షలతో రోడ్లు, డ్రైనేజ్ పనులకు, 47వ డివిజన్‌లోని ఇంపీరియల్ కాలనీలో రూ.13 లక్షల నిధులతో సీసీరోడ్లు, పోచమ్మగుడి పైప్ లైన్ నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని 10వ డివిజన్‌ని కాంగ్రెస్ అధికారం చేపట్టిన కొన్ని డివిజన్లో ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఇకముందు కూడా ఇంకెన్నో అభివృద్ధి పనులను చేపట్టబోతున్నామని అన్నారు. అనంతరం మత్స్య శాఖ సొసైటీ హన్మకొండ అధ్యక్షులు కత్తెర సారంగపాణి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మెమొరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల వాసు, డివిజన్ అధ్యక్షుడు శోభన బోయిన కుమార్‌యాదవ్ మాజీ కార్పొరేటర్ నజీమ్ జిహాన్, నజీర్ బాయ్, గంగు ఉపేంద్ర శర్మ, అంబటి మహేందర్, పల్లం రమేష్, మాడిశెట్టి సతీష్, బొంత రాఘవులు, జాఫర్ ఖాన్ , షేక్ యాకూబ్, సంపతి కష్ణ, ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, డివిజన్ వాసులు పాల్గొన్నారు.



63వ డివిజన్ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, 47 డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్, మాజీ కార్పొరేటర్ గోల్కొండ రాంబాబు, మైసరపు సీరిల్ లారెన్స్, ఇప్ప శ్రీకాంత్, తమ్మిడి మానస, పోగుల శ్రీనివాస్, సిలువేరు విజయభాస్కర్, దొంగల కుమారస్వామి, దువ్వ రాజు, గరిగ శివ, బర్ల రాజ్ కుమార్, కొమురవెల్లి రమేష్ , తిరుపతి శ్రీనివాస్, కొమురవెల్లి శ్రీనివాస్, దార్ల రాజ్ కుమార్, బిడారి రాజేందర్, బొబ్బిలి నాగరాజు, శోభన పోయిన బిక్షపతి, బబ్లు భానుచందర్, మాతంగి వెంకటేశ్వర్లు, తమ్మిడి మధు, పసునూరి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తాసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పెళ్లి ఖర్చులకు తల్లిదండ్రులకు ఆదుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం 1లక్ష116 రూపాయలను అందిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు 347 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు రూ.3కోట్ల 47 లక్షల, 4వేల 252లు ఇందిరమ్మ ప్రభుత్వం చెల్లించడం జరిగిందన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందిన మండలంలోని 88 మందికి సీఎంఆర్‌ఎఫ్ కింద రూ.42.82 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు సాగు, తాగునీరు అందించేందుకు రాజశేఖర్‌రెడ్డి హయాంలో దేవాదుల ప్రాజెక్టు ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి మొదటి దశ మోటార్లకు కేవలం 5 క్యూసెక్కులు, రెండవ దశ మోటారుకు 7 క్యూసెక్కుల నీటి విడుదల చేసే సామర్థ్యం ఉండేదని మూడో దశ మోటర్లు మూడు మోటర్లు ఒక్కొక్కటి 16.24 క్యూసెక్కుల నీటిని విడుదల చేసే బాహుబలి మోటర్లు ఉన్నాయన్నారు. దీని ద్వారా నెల రోజుల్లోనే మత్తడి పోసే విధంగా రిజర్వాయర్ నిండుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడో దశలో ఒక మోటర్ మాత్రమే విడుదల చేయడం జరిగిందని మిగిలిన రెండు మోటార్లను వచ్చే సంవత్సరం డిసెంబర్ లోగా పూర్తి చేసే బాధ్యత ప్రత్యేకంగా తీసుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు సతీష్, ఆర్ఐలు అనిత, స్పందన, ఎంపీఓ అఫ్జల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షులు యామిని,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, తల్లిదండ్రులు, మండల ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొప్పులలో బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామంలోని శ్రీలక్ష్మి, భూలక్ష్మీ సమేత బొడ్రాయిని ప్రతిష్ఠించి 41రోజులు పూర్తయినందున శనివారం బొడ్రాయి దాత సామల సౌమ్య మధుసూదన్ దంపతులు ప్రత్యేకపూజలు చేశారు. బొడ్రాయికి జలాభిషేకం హోమం ప్రత్యేక పూజా కార్యక్రమాలను శ్రీ మహాదేవ సాంబశివాలయ పూజారులు పానుగంటి కోటేశ్వరశాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. బొడ్రాయి దాత సామల మధుసూదన్ మాట్లాడుతూ కొప్పుల గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు అనంతరం గ్రామ ప్రజలకు విశ్వావసునామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏకశిలలో విశ్వావసునామ సంవత్సర ఉత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉగాది అంటే అందరికీ ముందుగా గుర్తుకు వచ్చేది తెలుగువారి పండుగ. తెలుగు వారి మొదటి పండుగ, అందరికీ ఇష్టమైన పండుగ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదికి స్వాగతం పలుకుతూ శనివారం కేయుసి రోడ్డు, హనుమకొండ నందు గల ఏకశిల హైస్కూల్లో ఉగాది ఉత్సవాలను ఎంతో వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి ముందస్తుగా అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , ప్రిన్సిపాల్ బేతి శైలజా రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలుగు నూతన సంవత్సరాది శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది అన్నారు. ఉగాది పచ్చడిలాగా ప్రతి ఒక్కరి జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరారు. ప్రజల జీవితాల్లో వసంతాన్ని నింపే శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలు ప్రశాంతంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

నూతన సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



నవతెలంగాణ-సుబేదారి

జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ జిల్లా ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, ప్రజల జీవితాల్లో విజయాలు, సంపదలు, సంతృప్తి సమృద్ధిగా సమకూరాలని, యువత కొత్త ఆశయాలు, ఆలోచనలతో ముందుకు సాగాలని, జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

మత సామరస్యానికి నిదర్శనం ఇఫ్తార్ : నాయిని



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మత సామరస్యానికి ఇఫ్తార్ విందు నిదర్శనమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేంద ర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా టీఎన్జీఓస్ యూని యన్ అధ్యక్షుడు, జిల్లా జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ భవన్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, గ్రంథాలయసంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యానికి నిదర్శనంగా ఇఫ్తార్ విందులు నిలుస్తున్నాయని, ప్రజలందరికీ అల్లా ఆశీస్సులునిండుగా ఉంటాయన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన టీఎన్జీఓస్ యూనియన్ నేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్సిఎస్ స్టేట్ మెంబర్ ఈవి శ్రీనివాస్, టిఎన్జీఓస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పులారు వేణుగోపాల్, కోశాధికారి పనికేల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్, కేంద్ర సంఘం నేతలు సత్యనారాయణగౌడ్, రామునాయక్, మోయిస్, లక్ష్మీప్రసాద్, ఉమ్మడి జిల్లాల నేతలు గజ్జల రామ్ కిషన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఇఫ్తార్ విందు



నవతెలంగాణ-నక్కలగుట్ట

హనుమకొండ బాలస ముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాల యంలో పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ చీఫ్ విప్, జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ పవిత్రరంజాన్ మాసంలో ముస్లింల కఠోర ఉపవాసం జీవన విధానంలో గొప్ప మార్పునకు దోహదపడుతుందని,దైవ ప్రార్థనలు ఆధ్యాత్మికతను, జీవిత పరమార్థాన్ని ఎరుకపరిచి, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నయీమొద్దీన్, ఖుద్దూస్, ఖలీల్, ఖదీర్, సోనీ, గౌస్ ఖాన్, ఇస్మాయిల్, ముర్తజా, మహమూద్, ఫారుక్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు రంజిత్‌రావు, సోదా కిరణ్, పులి రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బీమా సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నక్కలగుట్ట

జిడబ్ల్యూఎంసీ 31వ డివిజన్ న్యూ శాయంపేట శుక్ర, శనివారం గత రెండు రోజులుగా శ్రీరాజరాజేశ్వరి సేవా సంఘం ఆటో యూనియన్ న్యూ శాయంపేట సభ్యులకు పోస్టల్ ప్రమాద బీమా అందించారు. ఈ సందర్భంగా ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ మేనేజర్ దనుగూరి ప్రమోద్ మాట్లాడుతూ రూ.755లకు రూ.15లక్షల ప్రమాద బీమాను అందించడం జరుగుతుందన్నారు. బీమా పొందిన వ్యక్తికి ఏమైనా ప్రమాదం జరిగి మరణం సంభవిస్తే రూ.15లక్షలు కుటుంబ సభ్యులకు ఇవ్వడం అందిస్తారని, ఏదైనా ప్రమాదం జరిగి శాశ్వత వైకల్యం వచ్చినా మొత్తం రూ.15 లక్షలు జరుగుతుందని, ఇంకా ప్రమాదం జరిగి హాస్పిటల్ లో చేరినట్లయితే రూ.లక్ష వరకు చికిత్స నిమిత్తం బీమా నుండి అందిస్తుందని, ప్రమాదంలో చనిపోయిన వారి పిల్లలకి చదువు లేదా వివాహానికి రూ.1లక్ష అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తము ఐపిపిబి ఉడాన్ ఎగ్జిక్యూటివ్ లింగమూర్తి ఆన్లైన్ ద్వారా వారుండే ప్రాంతానికి వచ్చి ఇన్సూరెన్స్ ను ఆన్లైన్ విధానంలో చేసి వెంటనే బాండ్ ను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వరి సేవా సంఘం అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి, వైస్ ప్రెసిడెంట్ సునీల్,కోశాధికారి రాసమల్ల సురేష్, గౌరవాధ్యక్షులు గుండు సత్యం, చాడబోయిన జనార్ధన్, మాచర్ల సమ్మయ్య,గోపి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

నవతెలంగాణ-సుబేదారి

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమే అని హనుమకొండ హెడ్ పోస్ట్ మాస్టర్ పవన్ కుమార్ అన్నారు.హనుమకొండ పోస్ట్ ఆఫీస్‌లో ఎల్ఎస్‌జి పోస్ట్ మాస్టర్‌గా పనిచేస్తున్న పులి సరోత్తంరెడ్డి ఉద్యోగ విరమణ సభ హనుమకొండ పోస్ట్‌ఆఫీస్ లో నిర్వహించారు. పులి సరోత్తంరెడ్డి లక్ష్మి దంపతులకు తోటి ఉద్యోగులు, అధికారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శాలువాతో సన్మానించి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కెవి.పవన్‌కుమార్ మాట్లాడుతూ సరోత్తంరెడ్డి చేసిన సేవలు మరువలేనివని, తనశేష జీవితాన్ని సమాజ సేవకు అంకితం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోస్ట్‌ఆఫీస్ అధికారులు, వి.హనుమంత్, మదన్ మోహన్, రమాదేవి, ఆనంద్, రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గణపురం అంగడి వేలం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ యొక్క తైబజార్ వేలంపాట శనివారం ఎంపీడీవో ఎల్ భాస్కర్ ఆధ్వర్యంలో ముగిసింది. ప్రతి సోమవారం గ్రామంలో నిర్వహించే వారాంతపు సంతకు (అంగడి) శుక్రవారం నాడు వేలంపాట నిర్వహించగా వాయిదా పడిన విషయం విధితమే. శనివారం నాడు మొత్తం ముగ్గురు డిపాజిటర్లు పాల్గొనగా పసనూటి రవి రూ 2,80,000 వేలం వేసి పాటను దక్కించుకున్నారు. ఈ వేలం ఒక సంవత్సరం మాత్రమే గడువుంటుందని గ్రామపంచాయతీ నియమ నిబంధనలు పాటించాలని ఎంపీడీవో వేలం దక్కించుకున్న వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం మల్లంపల్లి మండల అధ్యక్షులుగా రవి(క్లాసిక్)



నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షుడు పత్తిపాక రాములు నూతన మల్లంపల్లి మండలం బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా మాచర్ల రవి(క్లాసిక్) ని శనివారం నియమించి నియామకపత్రాన్ని అందించారు. అదేవిధంగా మండల ప్రధాన కార్యదర్శిగా ఆవుల రమేష్‌యాదవ్(రామచంద్రపురం), ఉపాధ్యక్షులుగా తిప్పారపు కిషన్, (మహమ్మద్‌గౌస్‌పల్లి) ప్రధాన కార్యదర్శి బజ్జి శ్రీనివాస్, (దేవానగర్) కోశాధికారి మురారి శ్రీనివాస్, (భూపాల్‌నగర్) గౌరవ అధ్యక్షులుగా గువ్వల నాగరాజు (కోడిసెలకుంట), ముఖ్య సలహాదారుడుగా పరికిపండ్ల సదానంద నూతన మల్లంపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

సన్న బియ్యం పంపిణీకి సర్కార్ శ్రీకారం

- ఏప్రిల్ 1 నుండి ఇచ్చేందుకు ఏర్పాట్లు
- జిల్లా మొత్తంగా123,733 రేషన్ కార్డులు
- జిల్లాలో 3,45,635 మంది లబ్దిదారులు
- 2, 276 మెట్రిక్ టన్నుల బియ్యం సిద్ధం

నవతెలంగాణ-భూపాలపల్లి

ఎన్నికల హామీని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఉగాది పండగను పురస్కరించుకుని పేదలకు సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఆ హారభద్రత కార్డు దారులకు ఏప్రిల్ 1నుంచి సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించింది. ప్రస్తుతం డీలర్ల వద్ద నిల్వ ఉన్న దొడ్డుబియ్యం మొత్తం వెనక్కి పంపించాలని ఆదేశించింది. ఈ మేరకు అవసరమైన చర్యలు ముమ్మరం చేసింది. ఇప్ప టికే గోదాముల్లో బియ్యం సిద్ధంగా ఉంచిన అధికారులు ప్ర భుత్వ ఆదేశాలు రాగానే వాటిని రేషన్ షాపులకు తరలించి పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. సర్కారు తాజా నిర్ణయంతో సన్నబియ్యం కొనుగోలు చేయలేని పేదలకు ప్రయోజనం చేకూరనుంది.

జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని 12 మండలాలలో 277 రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. జిల్లా మొత్తంగా123,733 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో 3,45635 మంది లబ్దిదారులు ఉన్నారు.ప్రతి ఒక్క లబ్దిదా రుడికి 6కిలోల చొప్పున 2, 276 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. దీంతో బియ్యం అక్రమ రవాణాకు చెక్ పడటమే కాకుండా పేదలకు ఖరీదైన నాణ్యమైన బియ్యం అందనుంది.

సద్వినియోగం చేసుకోవాలి



జిల్లాలో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించే దిశగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. రేషన్ కార్డు లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాం. లబ్దిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తాం. ఇప్పటికే సన్నబియ్యంను సివిల్ సప్లై గోదాంల నుంచి రేషన్ షాపులకు తరలించాం. ఏడాదికి సరిపోయే విధంగా సన్నబియ్యం స్టాకు ఉంది. అధికారుల ఆదేశాలతో ఎప్రిల్ 1 నుండి సన్న బియ్యం పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాం.

పి రాములు, జిల్లా పౌరసరఫరాల డీఎం

జిల్లాలో పండించిన సన్న బియ్యమే...

జిల్లాలోని రైతులు పండించిన సన్నబియ్య మే రేషన్ కార్డు లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. ఈఏడాది ఖరీఫ్ మొత్తం రైతుల నుంచి అధికారులు 105 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే అందులో 30వేల మెట్రిక్ టన్నుల వరకు సన్నధాన్యమే ఉంది. ప్రభుత్వం క్వింటాల్ కు రూ.500 బోనస్ ప్రకటించడంతో రైతులు పెద్దమొత్తంలో సన్నాలను సాగు చేశారు. పెరిగిపోతున్న ద్రవ్యోల్బలం సూచీల వల్ల రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నిత్యావసర సరుకుల్లో ప్రధానంగా భావించే సన్నబియ్యల ధరకు రెక్కలు వచ్చి సామాన్యునికి అందకుండా ఎగురుతూనే ఉంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌పుల ద్వారా సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తుండడంతో చెక్కులు కట్టుకొని ఎగురుతున్న బియ్యం ధరలు కాస్త దిగేలా కనబడుతున్నాయి. ఇప్పటి వరకు ప్రభుత్వాలు రేషన్ కార్డుల లబ్దిదారులకు దొడ్డు బియ్యంతో పాటు చెక్కర, కంది పప్పు, శనిగపప్పు వంటి వస్తువులను పంపిణీ చేసేవి ప్రస్తుతం అవన్ని కనుమరుగు అయ్యి కేవలం బియ్యం మాత్రమే లబ్దిదారులకు అందుతుంది. ఏప్రిల్ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రేషన్‌కార్డు లబ్దిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యంను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించనుంది. మార్కెట్‌లో కిలో సన్నబియ్యం రకాన్ని బట్టి రూ.50 నుంచి రూ.200వరకు అమ్ముతున్నారు. అంతధర పెట్టి కొనలేని కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్న సన్నబియ్యం పంపిణీ ఎంతో ఉపయోగంగా ఉండనుంది.



మండలం	రేషన్ కార్డులు	లబ్దిదారులు
1.భూపాలపల్లి	20,413	57,781
2.గణపురం	11.40	32040
3.రేగొండ	10.222.	530898
4.మొగుళ్లపల్లి	1154	31.430
5.చిట్యాల	11,349	31,983
6.టేకుమట్ల	8,621	28,501
7.కాటారం	11.422	32,210
8.మల్హర్రావు	8.901	24228
9.మహదేవపూర్	10074.	28.000
10.పలిమెల.	2370	8657
11.మహాముత్తారం	8,378	23.803
మొత్తం	3,783	3,45,635

అక్రమాలకు అడ్డుకట్ట...

ఆహారభద్రత కార్డుదారులకు ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా ఒక్కో వ్యక్తికి ఆరు కిలోల చొప్పున బియ్యం అందజేస్తుంది. ఇవి దొడ్డువి కావడంతో చాలామంది వీటిని తినడానికి ఇష్టపడటం లేదు. అలాంటి వారు తమకు రావాల్సిన కోటా బియ్యంను డీలర్లకే కిలో రూ.10 నుంచి రూ.15 చొప్పున విక్ర యించేస్తున్నారు. కొనుగోలు చేసిన బియ్యాన్ని డీలర్లు వ్యాపారులకు రూ.20 నుంచి రూ. 22 చొప్పున విక్రయిస్తున్నారు. మరి కొంతమంది నిల్వ చేసి తమ ఇంటి వద్దకు ఆటోలతో వచ్చే వారికి అమ్ముతున్నారు. పేదలకు అందాల్సిన ఈ రేషన్ బియ్యం దళారులు, వ్యా పారులు కలిసి మహారాష్ట్రకు లారీల్లో తరలించి సొమ్ము చే సుకుంటున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ దందా యథేచ్ఛగా సాగుతోంది. తాజాగా సన్న బియ్యం పంపిణీ ద్వారా ఇలాంటి అక్రమాలకు అడ్డు కట్ట పడనుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.

పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించేలా...

కార్యక్రమాలు రూపొందించాలి : ములుగు ఎస్సై-3 శ్రీనివాస్



నవతెలంగాణ - ములుగు

పిల్లల్లో సృజనాత్మకత నైపుణ్యం పెంపొందించేలా కార్యక్రమాలు రూపొందించాలని ములుగు 3వ ఎస్సై బి శ్రీనివాస్ అన్నారు. ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలోని భవాని విద్యానికేతన్ హైస్కూల్‌లో ఓపెన్ హౌస్, గ్రా డ్యుయేషన్ డే, ఉగాది ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠ శాల కరస్పాండెంట్ కె శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మల్లం పల్లి మండల సాధన సంఘం అధ్యక్షుడు గోల్కొండ రాజుతో కలిసి ఎస్సై హాజ రయ్యారు. పాఠశాలలో నిర్వహించిన కిన్నెర గార్డెన్ ప్రోగ్రాంలో పిల్లలచే తయా రుచేసిన చార్ట్స్, ఆక్టివిటీస్‌లను చూసి సంతోషించారు. పిల్లల్లో సృజనాత్మ కత, నైపుణ్యం పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు రూపొందించినందుకు పాఠ శాల కరస్పాండెంట్‌ను, కల్పనా, మౌనికను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలకు విద్య ప్రాథమిక హక్కు

- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ - ములుగు

6 నుంచి 14 ఏండ్ల పిల్లలకు విద్య ప్రాథమిక హక్కు అని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ తెలిపారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహాన్ని సందర్శించి, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహేందర్ పాల్గొని విద్యాహక్కు చట్టం గురించి వివరించారు. అన్ని ప్రయివేటు పాఠశాలలలో 25శాతం ఉచిత సీట్లను రిజర్వుడు చేయడం అవసరమని అన్నారు. బాల్య వివాహ నిరోధక చట్టాలు, బాలకర్మికుల చట్టాలు, పొక్సో చట్టం గురించి, ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, హాస్టల్ వెలేఫేర్ ఆఫీసర్ ఇ ఓదెమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్



నవతెలంగాణ-భూపాలపల్లి

ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ నమాజు కొరకు అవసరమైన మౌలి క వసతులు కల్పించాలని మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని సిఆర్ నగర్, బాంబుల గడ్డముస్లింల ఈద్గా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింల నమాజు నిమిత్తం ఈ ప్రాంత ప రిసరాలను శుభ్రం చేయాలని, వాటర్ టాంకర్ ద్వారా మంచినీటి సరఫరా అందించాలన్నారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎన్ దేవేందర్, జవాన్లు ప్రశాంత్, రామారావు, జామ మసీదు అబ్బాసియా, మసీద్ ఉపాధ్యక్షులు అబ్దుల్ హఫీజ్,మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ ఇర్ఫాన్, మైనార్టీ నాయకులు మహమ్మద్ సాబీర్ ఖాన్, తదితరులు ఉన్నారు.

ముందస్తు ఉగాది వేడుకలు

'బ్రిలియంట్'లో...



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూ%శీ%ఢ గ్రామంలో ఉన్న బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో ఉగాది పర్వదినం వేడుకలు పురస్కరించుకుని శనివారం ముందస్తుగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించినట్లుగా పాఠశాల కరస్పాండెంట్ వాలా శశిధర్ రావు తెలిపారు.ఆదివారం నుంచి విశ్వావసు తెలుగు సంవత్సరం ప్రారంభం నేపథ్యంలో విద్యార్థులకు ఉగాది పచ్చడి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'దేవి విద్యోదయ'లో



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఉన్న దేవి విద్యోదయ ఇంగ్లీష్ మీడి యం పాఠశాలలో ఉగాది పర్వదినం వేడుకలు పురస్కరించుకుని శనివారం ముందస్తుగా ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించినట్టు పాఠశాల కర స్పాండెంట్ కుడుదుల రాజు తెలిపారు.నేటి నుంచి విశ్వావసు తెలుగు సం వత్సరం ప్రారంభం నేపథ్యంలో విద్యార్థులకు ఉగాది పచ్చడి అందించారు.

మహాదేవపూర్ ప్రభుత్వ పాఠశాలలో



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు బి రాజిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముందస్తు ఉగాది వేడుకలు నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ట్రెయినీ ఎస్సై శశాంక్ హాజరై తెలుగు సంస్కృ తి గొప్పదనాన్ని సంప్రదాయాల్లో దాగివున్న సైన్స్‌ను వివరించారు. అనంతరం ఉగాది పచ్చడిని స్వీకరించారు.

దుంపలగూడెం పాఠశాలలో...

నవతెలంగాణ-గోవిందరావుపేట



దుంపిల్లగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో శ్రీ విశ్వవసునామ సంవత్సర ఉగాది వేడుకలు శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి పండుగ వాతా వరణంలో నిర్వహించారు. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని విద్యార్థు లందరికీ అందజేశారు. ఎంఈఓ జి దివాకర్ హాజరై మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి రాయప్ప, పిఎస్ హెచ్ఎం ఎం శ్రీరాములు ఉపాధ్యాయులు ఏ రవీందర్, జె జితేందర్, పి గణేష్, ఈ లక్ష్మీనారాయణ, ఎండీ హసీనా, బి సుప్రజ, రమేష్ బాబు పాల్గొన్నారు.

అభివృద్ధికి కార్పొరేట్ సంస్థల యాజమానులు





- ముందుకు రావడం శుభ పరిణామం
- మంత్రి దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

పట్టణ ప్రాంతాలలోని కార్పొరేట్ సంస్థల యజమానులు సీఎస్ఆర్ నిధులతో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ముందుకు రావడం శుభ పరిణామమని, ఆయా కంపెనీల అధికారులు మొదటి అడుగు వేశారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలం లోని జగ్గన్నపేట గ్రామంలో నిర్మాణ్ ఆర్గనైజేషన్, ఓపెన్ టెక్స్ కార్పొరేట్ సంస్థ వారి నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థల అధికారులు మారుమూల గిరిజన గ్రామాలను దత్తత తీసుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. జిల్లాలోని ఏడు గ్రామాలను నాలుగు నెలల క్రితం దత్తత తీసుకొని గ్రామ సభలలో ప్రజలు నిర్ణయించిన పనులను పూర్తి చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులకు మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు ఆట వస్తువులను అందజేశారని, సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం, ఆర్ఓఆర్ ద్వారా మంచినీటిని అందించనున్నారని అన్నారు. ఇదే తరహాలో ఎల్బీనగర్ గ్రామ ప్రజల కోరిక మేరకు ఆటో, సైకిళ్ల గేదెలను అందించారని వివరించారు. కార్పొరేట్ సంస్థల యజమానులు గ్రామీణ ప్రాంతాలను మరో మూడు సంవత్సరాలు దత్తత తీసుకున్న పక్షంలో గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాలుగా మారిపోయే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. రూ.కోటి25లక్షలతో 5 గ్రామాల్లో ఓపెన్ టెక్స్ కార్పొరేట్ సంస్థ నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు వెల్లడించారు. మరమ్మతు పనులతోపాటు జీవనోపాధి కిట్లు, మహిళలకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. అనంతరం వెంకటాపూర్ మండలం ఇంచెంచెరువు పల్లెలో సర్వీస్ నౌ సంస్థ ద్వారా రూ.25లక్షల50వేలతో గిరిజన గ్రామ దత్తత అభివ ద్ధి కార్యక్రమ పనులను నిర్మాణ్ ఆర్గనైజేషన్, మయూర్ పట్నాల,సర్వీస్ నౌ సంస్థ ప్రతినిధులు విద్యానంద, స్నేహ లత, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులతో కలసి ప్రారంభించారు. సాధారణ జోక్యం కింద బోర్‌వెల్, వాటర్ ట్యాంక్,15 సోలార్ వీధి దీపాలు,జీవనోపాధి మద్దతు కింద 9 జీవనోపాధి కిట్లు (గేదెలు), పాల డబ్బాలు,గ్రామ పంచాయితీ నిర్వహించే వ్యవసాయ సాధనాలు, వీటితో సహా స్ప్రే యింగ్ పంపులు, విత్తనాలు, చేతి కలుపు తీసేవారు, టార్పాలిన్ షీట్లు, అత్యవసర ఛార్జింగ్ లైట్లు, పురుగుమందుల కోసం తైవాన్ స్ప్రేయర్లు న్యూట్రిషన్ సపోర్ట్ కోసం139 మంది మహిళలకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. ఓపెన్ టెక్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్- ఇంజనీరింగ్, సైట్ లీడర్, సైట్ సంగీత యనమంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ

కులాలు, మతాల మధ్య బీజేపీ ప్రభుత్వం చిచ్చు పెడుతుందని, భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర మానుకోవాలనీ, అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించరానిదని, గ్రామగ్రామాన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ అధ్యక్షతన శనివారం జరిగిన మగ్రామాన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో ఇంఛార్జి కైలేష్ నేతతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదంతో సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. అధికారంలోకి వచ్చినఏడాది కాలములో 53 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేస్తే తప్పకుండా అవకాశాలు వస్తాయని అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

ఏటూరునాగారం ఐటీడీఏ :

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ప్రభుత్వం తరఫున వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి ధనసరి సీతక్క తెలిపారు. శనివారం మండల కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారిణి కూచన శిరీష అధ్యక్షతన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మంత్రి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ములుగు జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు అలింకో సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలను అందించడం జరుగుతుందని తెలిపారు. వారికి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం వంటి వివిధ సంక్షేమ పథకాల్లో 5 శాతంరిజర్వేషన్, ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్ అందించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. చిరు వ్యాపారాల కోసం లోన్లు, ప్రత్యేకంగా వాహనాలను రూపొందించడం జరుగుతుందని, త్వరలోనే ఆ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ దివ్యాం గులు అన్నిరంగాల్లో స్వయం సమృద్ధి సాధించడానికి సహకారం అందిస్తామన్నారు. అనంతరం మంత్రి సీతక్క 297 మంది లబ్దిదారులకు రూ.40లక్షలు విలువ చేసే 525 ఉపకరణాలను అందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంప త్‌రావు, ఏఎస్‌పి శివం ఉపాధ్యాయ, ఆర్‌డిఓ వెంకటేష్, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ప్రేమలత, దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు పూజారి మాణిక్యం, భాస్కర్, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, ఎఫ్ ఆర్‌వో గణేష్, డీహెచ్ఇడబ్ల్యూ డీఎంసి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప విగ్రహ ప్రతిష్టాపనకు సహకరిస్తా

నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో ఏప్రిల్ 16న జరిగే అయ్యప్ప విగ్రహ ప్రతిష్టాపనకు సహకరిస్తానని మంత్రి సీతక్క తెలిపారు. మండల కేంద్రంలో శనివారం అయ్యప్ప స్వాములు గ్రామ పెద్దల సమక్షంలో అయ్యప్ప విగ్రహ ప్రతిష్టపన వాల్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. విగ్ర ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మంత్రి సీతక్కకు అయ్యప్ప గరాలేయం ముందు మండపం స్లాబ్ నిర్మాణం సుమారు రూ.6లక్షల పని పెండింగ్ ఉందని వివరించారు. స్పందించిన మంత్రి మండపం స్లాబ్ నిర్మాణ పనులు వెంటనే చేపట్టి ప్రతిష్ట కార్యక్రమం వరకు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షులు చిటమట రఘు, జిల్లా నాయకులు గుడ్ల దేవేందర్, అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ బోలుసాని గౌరీ శంకర్, అల్లి శ్రీనివాస్, గురు స్వామి బోడ సత్యం, పెండ్యాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యంగా భావించి మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలు అందిస్తూ ప్రభుత్వం వారికి అండగా నిలబడుతుందనీ మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయ ఆవరణంలో ఇందిర మహిళల శక్తి క్యాంటీన్ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావుతో కలసి ప్రారంభించారు. ప్రతి ఒక్క మహిళ వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. మన ప్రాంతంలో ఎలాంటి వ్యాపారం పెడితే అందరికీ ఉపయోగపడుతుందో అలాంటి వాటిని ఎంచుకోవాలని సూచించారు. ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్, ఎంపీడీఓ, ఐటీడీఏ పీఏ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలందరికి ఈద్ ముబారక్

నవతెలంగాణ-ములుగు/ఏటూరునాగారం ఐటీడీఏ

ఈనెల 31న అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు మంత్రి సీతక్క ముందస్తుగా ఈద్ ముబారక్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం మసీదులో ముస్లిం సోదరులు ఇచ్చిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు. మసీదులో ప్రార్థనలు చేశారు. అనంతరం మంత్రిమాట్లాడుతూముస్లింల రక్షణ, అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తన గెలుపులో కుటుంబ సభ్యులుగా వెన్ను వెంటున్న ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటానని అన్నారు. ముస్లిం మత పెద్దలు, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండువ సందర్భంగా మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు భాషా గౌరవం, సంస్కృతీ పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివ ద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై ప్రభుత్వాలు శ్రద్ధ చూపించాలని సూచించారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్నిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా, శిశు వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాలొని జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 57,800 ప్రభుత్వ ఉద్యోగాలు పోస్టులు నియామకం చేసామని వారిలో దాదాపు 40 శాతం మంది వరకు మహిళలు ఉన్నారని తెలిపారు. త్వరలో 14,800 అంగన్వాడీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గత నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయినప్పటికీ ఈనెలాఖరు వరకు నిర్వహించుకునేలా అవకాశం కల్పించినట్టు తెలిపారు. డ్వాక్రా సభ్యులకు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి ప్రక్కనున్న స్థలంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు చేయనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక పార్కు, బ్రిక్స్, రైస్, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు ఏర్పాటులో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామని తెలిపారు. నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో రోల్ మోడల్ నిలుపనున్నట్లు తెలిపారు. ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల్లో అమలవుతున్న 'అమ్మ పాలన' ద్వారా బాలల బలవర్ధికి కృషి జరుగుతోందని అభినందించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ... బాలికల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, కొన్ని చోట్ల అమ్మాయి తెలియగానే గర్భంలోనే చంపేస్తున్న పరిస్థితి ఉందని, ఇలాంటి సంఘటనలు బాధాకరమని అన్నారు. మార్పు కోసం 'బేటీ బచావో, బేటీ పడావో' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం జిల్లా అధికారులను, అంగన్వాడీ సిబ్బందిని మెమెంటో, శాలువా ప్రశంసా పత్రాలతో సత్కరించారు. చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా మహిళా శిశ, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ అధికారి మల్లీశ్వరి, బీసీ, ఎస్సీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అధికారులు శైలజ, సునీత, కుసుమకుమారి, ఆర్డిఓ రవి, మహదేవపూర్ సిడిపిఓ రాధిక, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి



క్రీడల్లో జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు సూచించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడలశాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ లో పాల్గొన్న జిల్లాకు చెందిన ఫిజికల్ డైరెక్టర్స్ విజయలక్ష్మి, సి హెచ్ ఆనంద్, అదేవిధంగా జాతీయ స్థాయి సైక్లింగ్ కోచ్ గా ఎంపికై జాతీయ స్థాయి లో కోచింగ్ ఇచ్చిన మమత ఫిజికల్ డైరెక్టర్లను సన్మానించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించాలని అన్నారు. రాష్ట్ర క్రెడిట్ కా ర్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, భూపాలపల్లి ఆర్డీవో రవి, జిల్లా యువజన , క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు, తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాంగ రక్షణే కాంగ్రెస్ లక్ష్యం'

నవతెలంగాణ-మల్హర్‌రావు

భారత రాజ్యాంగం రక్షణయే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర సహకార అయిల్ సీడ్స్ ఉత్పత్తిదారుల కార్పొరేషన్ చైర్మన్, కార్యక్రమ మంథని నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగా రాఘవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. శనివారం మహముత్తారం మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్ అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు. గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారు మాట్లాడారు. అంబేద్కర్‌పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు క్షమించరానివన్నారు. బీజేపీ రాజ్యాంగ మార్పు కుట్ర ప్రజలకు తెలియజేయాలంటే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 5
జనగామ
ఆదివారం | మార్చి 30, 2025 | www.navatelangana.com

సోమేశ్వరాలయంలో ఎమ్మెల్యే పూజలు



నవతెలంగాణ-పాలకుర్తి

హరిహరుల దివ్య క్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలుగు సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని నియోజకవర్గంలోని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ తెలుగు సంవత్సరం ఉగాది పర్వదినాన్ని ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు. అర్హులైన తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న పేదలందరికీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న రకం బియ్యాన్ని అందించేందుకు ఉగాది పండుగ సందర్భంగా శ్రీకారం చుట్టిందని తెలిపారు.

కాలువ తవ్వకాలకు భూములు ఇవ్వం




నవతెలంగాణ-పాలకుర్తి

రైతులకు సాగునీరు అందించేందుకు దేవాదుల 7ఎల్,3ఆర్ కాలువ నిర్మాణానికి భూములు ఇవ్వమని మండలంలోని మల్లంపల్లి, దర్దేపల్లి, టీఎస్కే తండా, కంబాలకుంట తండా, ముత్తారం గ్రామ రైతులు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన భూనిర్వాసితులు ఎమ్మెల్యేతో తమ గోడును వివరించారు. ఆయా గ్రామాలకు చెందిన బెల్లి సుధాకర్, మహేందర్, శీరంశెట్టి మహేష్, స్థానిక బీరప్ప, జూకంటి విగ్నేష్, బానోతు శంకర్, భూక్య బిచ్చ ల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల భూ నిర్వాసితులు సమావేశమయ్యారు. ఒక్కొక్కరికి 20 గుంటల నుండి ఎకరం వరకు ఉందని, దేవాదుల కెనాల్ తమకున్న భూముల నుండి పోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. మా భూముల నుండి కెనాల్ తవ్వకాలు ప్రారంభించవద్దని ఎమ్మెల్యేను విన్నవించుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆయా గ్రామాల భూ నిర్వాసితులతో మాట్లాడుతూ రైతులకు నష్టం కలగకుండా, అసైన్డ్ భూముల నుండి కెనాల్ నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి గౌడ్ ప్రజలు పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యే అధికారులు నిర్లక్ష్యం వీడాలి

- కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య




నవతెలంగాణ-జనగామ

బాణాపురం బైపాస్ రోడ్డుపై ప్రజలకు అవసరమైన అండర్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో ఎంపీ, ఎమ్మెల్యేలతోపాటు జిల్లా కలెక్టర్ నిర్లక్ష్యం వీడాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అన్నారు. అండర్ ప్రోస్ బ్రిడ్జి నిర్మించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు 64వ రోజు వెంకట మల్లయ్య ప్రారంభించారు. ఈ దీక్షలో కేజీ కేఎస్ మండల కార్యదర్శి మార్క ఉపేందర్, మండల నాయకులు బెజ్జం ఆంజనేయులు, నాయకులు శివారులస్వామి, బుడీది సత్తయ్య, అంజమ్మ తండ రాజు, తండా సునీత, బొట్ల ఎలేంద్ర, మౌనిక, ములుగురి శ్రీకాంత్, గుండెమల్లేష్, రాగల అంజయ్య, గుండె శాలిని తదితరులు కూర్చున్నారు. ఈ సందర్భంగా వెంకట మల్లయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్పందించి అండర్‌పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చాలన్నారు. ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు.

ఇప్పటికైనా ఎంపీ, అధికారులు స్పందించి అండర్ పాస్ బ్రిడ్జి తక్షణమే ఇవ్వాలి ఇక్కడున్న అన్ని గ్రామాల నుంచి ప్రజలను చైతన్యం చేసి జిల్లా వ్యాప్తంగా పూర్తి మద్దతు కూడగడతామన్నారు. ఇక్కడ మహిళలు ఉదయం లేచి మున్సిపల్ లో, హోటల్లో పని చేసుకుని రాత్రి పూట ఇంటికి కాలునడకన వస్తుంటారు అని తెలిపారు. వారి న్యాయమైన కోరికను అండర్పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పంటలు ఎండుతున్నా పట్టించుకోవడం లేదు

పంటలు ఎండితే చావే శరణ్యం... కాలువలకు నీళ్లు విడుదల చేయాలి



నవతెలంగాణ-నర్మెట్ట

సాగు నీరు లేక పంటలు ఎండుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండలంలోని వెల్దండ రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం వెల్దండ రిజర్వాయర్ తూముకు నీళ్లు అందడం లేదని నీటి కోసం జేసీబీ సహాయంతో తూము వరకు కాలువను తీసేందుకు రైతులు వెళ్లడంతో అధికారులు ఫోన్లు చేసి నీటిని తరలిస్తే కేసులు పెడుతామని చెబుతున్నారని రిజర్వాయర్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. గతంలో ఏనాడు లేని విధంగా పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని అన్నారు. నీటి కోసం రిజర్వాయర్కు వస్తే సంబంధిత అధికారి ఫోన్ చేసి కేసులు పెడుతామని పోలీసుల చేత బెదిరిస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. నీటిని పంపింగ్ చేసి ఆదుకోకపోతే జిల్లా కేంద్రం, మండల కేంద్రంలో ధర్నాలు నిర్వహించి ఇరిగేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎ కార్యక్రమంలో రైతులు కల్యాణం మల్లేషం, నాగపురి చంద్రయ్య, రావుల సోమిరెడ్డి, కాసర్ల శ్రీరాములు, సిర్ర మల్లారెడ్డి, నాగపురి సత్తయ్య, ఆగమల్ల ప్రేమ్కుమార్, ఎడ్మల అంజిరెడ్డి పంతెంగి రామయ్య, పంతెంగి కుమార్, కల్యాణం సత్యనారాయణ, సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టీఏ సభ్యులుగా చిలువేరు అభి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యులుగా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు అభిషేక్‌ను నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1988 మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 59 ప్రకారం ఈ నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, జిల్లా రవాణాశాఖ అధికారి సభ్య కార్యదర్శిగా, చిలువేరు అభి సభ్యులుగా ఉంటారు. రెండు సంవత్సరాల పాటు ఈ అథారిటీ పదవి బాధ్యతలు నిర్వహించనుంది. ఈ సందర్భంగా అభిమాట్లాడుతూ తనను అథారిటీ సభ్యులుగా నియమించినందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు, భువనగిరి లోక్ సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు వాలీబాల్ అందజేత



నవతెలంగాణ-లింగాలఘణపురం

ఈ వేసవి సెలవులు పిల్లలకు విశ్రాంతి సమయం మాత్రమే కాకుండా, కొత్త నైపుణ్యాలు నేర్చుకునే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి ఈ నేపథ్యంలో 'ప్యాట రవి' వాలీబాల్ కిట్లు శనివారం పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం ఒక మంచి సంకల్పంగా మారింది. ఇది పిల్లలకు ఆరోగ్యకరమైన శారీరక వ్యాయామం, క్రీడాస్ఫూర్తి, బృంద పట్టుదల నేర్పుతుంది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కుంటి రాంచందర్, కడవేరుగు ప్రవీణ్, బర్రె మల్లేష్, నక్క వంశీ ఎముల పవన్, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రానికి చెందిన ఇటీవల మరణించిన ప్యాట ముత్తయ్య, వేముల ముత్తయ్య, కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు 50, 50 కిలోల బియ్యాన్ని జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడ్ల రాజు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గట్టగల్ల పెద్దరాజయ్య, కుంటి రామచందర్, గట్టగళ్ళ మైసయ్య, మేడ తిరుమల్, వేముల శ్రీనివాస్, గ్యార యాదగిరి, గూటం రవి, ప్యాట మహేందర్, ప్యాట పకీరయ్య, ప్యాట యాకన్న, రాగల్ల అంజయ్య, బోయిని నాగరాజు తదితరులు ఉన్నారు.

మాదిగ సంఘానికి సముచిత స్థానం కల్పించాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

తెలంగాణలో మాదిగ సంఘానికి సముచిత ప్రతినిధత్వం ఇచ్చేలా కృషి చేయాలని మాదిగ సంఘానికి సముచిత స్థానం కల్పించాలి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రడపాక డానియల్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గత పార్లమెంటరీ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ నియోజకవర్గాల్లో మాదిగ సమాజానికి ఒక్కసీటు కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

అన్నదానం ఎంతో శ్రేష్ఠమైనది



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అన్నదానం ఎంతో శ్రేష్ఠమైనదని ఆర్యవైశ్య సంఘం నాయకులు అన్నారు. శనివారం స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ పరిధి శివునిపల్లిలో ఆర్యవైశ్య సంఘం సభ్యుల సహకారంతో అన్నదాన వితరణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో చిల్పూర్ గుట్ట డైరెక్టర్ గోలి రాజశేఖర్, పార్కి క్రిష్టారావు, రంగా రావు, మహంకాళి రవీందర్, కౌడ లక్ష్మీనారాయణ, గౌరిశెట్టి శ్రీనివాస్, ముక్తేశ్వర్, సిమెంటు వెంకన్న, పాలకుర్తి శ్రీనివాస్, క్రిష్ణమూర్తి, నూక రమేష్, గందే రాజు, మాదారపు హరినాథ్, మోదే నాగేశ్వరరావు, కొల్లూరి నిపుణ్, తదితరులు పాల్గొన్నారు.

విధులకు గైర్హాజరైన వైద్యులపై చర్యలు తప్పవు : ఎమ్మెల్యే

- సమయపాలనతో పేదలకు మెరుగైన వైద్యం అందించాలి
- పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి
- 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి టెండర్లు
- వైద్య సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలి
- ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ



నవతెలంగాణ-పాలకుర్తి

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం చేస్తూ ఆసుపత్రికి రాకుండా గైర్హాజరవుతున్న వైద్యులపై, వైద్యసిబ్బందిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను, హాజరు పట్టికను, రోగులకు భోజనం అందించే వంటశాలను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్యం పట్ల రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆస్పత్రిలో విధులకు హాజరు కాకుండా, ఇలాంటి లీవ్ లెటర్లు లేకుండా వైద్యులు, వైద్య సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. హాజరు పట్టిక కాలంలో సీఎల్ వేయకుండా నాలుగు రోజులకు ఒక సారి వచ్చే వైద్యులు, వైద్యసిబ్బంది సంతకాలు చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడ్వాన్సుగా లీవ్ లెటర్లు ఉంటున్నాయని, ఎవరైనా ఆసుపత్రి తనిఖీకిలకు వస్తే లీవ్‌లెటర్‌లో తేదీ వేసుకుంటున్నారని లీవ్‌లెటర్లను గుర్తుపట్టారు. గైర్హాజరైన ఆసుపత్రి సిబ్బంది పట్ల మండిపడ్డారు. రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాల్సి ఉండగా వ్యక్తిగత అవసరాల కోసం ప్రజా వైద్యాన్ని విస్మరిస్తున్నారని, రోగులు రోడ్లెక్కే పరిస్థితి దాపురిస్తుందని తెలిపారు. సీహెచ్‌సీ సూపరిండెండెంట్ సకాలంలోరాకపోవడం, ఆస్పత్రిలో వైద్యులకు, వైద్య సిబ్బందికి అందుబాటులో ఉండకపోవడం పట్ల వైద్యులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.

అసెంబ్లీలోనే ఎమ్మెల్యేలతో అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేయించుకుంటున్నారని, ఆసుపత్రిలో విధులకు హాజరైన సిబ్బంది ఎందుకు సంతకాలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆస్పత్రికి గైర్హాజరైన వైద్యులు, వైద్య సిబ్బంది పట్ల హాజరు పట్టికలో రిమార్కులు రాశానని తెలిపారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిన ఆసుపత్రిలో గల హాజరు పట్టికలో సంతకాలు చేయాలని ఆదేశించారు. సిహెచ్‌సీ వైద్యులకు ఏర్పాటుచేసిన బయోమెట్రిక్ విధానం అమలు కావడం లేదని, వైద్యులు బయోమెట్రిక్ విధానాన్ని అవలంబించడం లేదని తెలిపారు. బయోమెట్రిక్ ను పరిశీలించారు. ఆసుపత్రి సూపర్వైజర్ అన్ని తానై పనిచేస్తున్నాడని, పద్ధతి మార్చుకొని సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆస్పత్రి వైద్యులకు, వైద్య సిబ్బందికి బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. గ్రామీణ పేదలందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంటే ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గైరాసరైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. దేవుడు కనుకరించిన పూజారి వరం ఇవ్వట్లేదు అన్న చందంగా ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది పనితీరు ఉందని తెలిపారు. పేదలు మెరుగైన వైద్యాన్ని వినియోగించుకునేందుకు శ్రద్ధ చూపుతున్నారని, వైద్యులు సహకరించడం లేదని తెలిపారు. పాలకుర్తి ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడుకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసేందుకు ఆసుపత్రి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, టెండర్లు పూర్తయ్యాయని పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మార్చురీ భవనం నిర్మాణం అయి ఉన్నదని, త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఆస్పత్రి వైద్యుల, వైద్య సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ ఎంపీపీ గద్దం యాక సోమయ్య, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి సలీం, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, పెనుగొండ రమేష్, కామారపు సునీల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నిడిగొండలో ఎన్‌హెచ్‌పై అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు



నవతెలంగాణ-జనగామ

నిడిగొండలో నేషనల్ హైవే పై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పలు సమస్యలపై కలెక్టరేట్ ఏవో మన్సూరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ రఘునాథపల్లి మండలం నిడిగొండ వద్ద నేషనల్ హైవే పై అండర్ పాస్ బ్రిడ్జినిర్మాణం చేపట్టి ప్రమాదాలకు గురి కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. నేషనల్ హైవే అథారిటీ సంబంధించిన అధికారులు నిర్లక్ష్య ధోరణి, అనాలోచిత నిర్ణయం ప్రణాళికబద్ధంగా అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వలన నిడిగొండ వద్ద యూటర్న్ మీదుగా వెళ్లే గ్రామాల వాహన దారులు ప్రజలు తరచు ప్రమాదాలకు గురై ఇప్పటికే 15 మంది మత్యువాత పడ్డా రని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి సంబంధించిన వివరాలతో అధికారుల కు తెలియజేసినట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకు అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇదే హైవే రోడ్డు పక్కన పాత బావి ఉన్నదని, ఈ బావిని పూడ్చివేయక పోవడం కూడా నేషనల్ హైవే వారికి సంబంధించిన నిర్లక్ష్యమే కనపడుతుంది అన్నారు. ఈ పాత బావి సంబంధించిన రైతు పెసరు యాదగిరికి నష్టపరిహారం ఇవ్వకపోవడంతో ఆ బావిని పూడ్చివేయకుండా రైతు అడ్డుకుంటున్నారని, వెంటనే రైతుకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆ బావిని వెంటనే పూడ్చి చేయాలని అన్నారు. నిడిగొండ గ్రామంలో సర్వేనెంబర్ 666లో ప్రభుత్వ భూమి అక్రమనకు గురైతున్నట్లు స్థానికుల ద్వారా తెలిసిందని, అక్రమనకు గురికాకుండా వెంటనే హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూమి అని బోర్డుఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

వెంటనే ఈ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని ప్రజలందరినీ సమీకరించి పెద్దఎత్తున ప్రజా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, మండల, గ్రామ నాయకులు నామాల యాదగిరి, వంగాల ఎల్లేష్, పెసరుయాదగిరి,గోపగోని వెంకటేశ్వర్లు, బండారు యాదగిరి పాల్గొన్నారు.

పాముకాటుకు ఆందోళన చెందవద్దు : మాజీ సైనిక వైద్యాధికారి కల్నల్ బిక్షపతి

- నాటు వైద్యానికి దూరంగా ఉండాలి
- సమీపంలో వైద్యులను సంప్రదించాలి
- కాలయాపనతో ప్రాణాలకే ప్రమాదం
- ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



నవతెలంగాణ-పాలకుర్తి

పాముకాటు బాధితులు ఆందోళన చెందొద్దని, నాటువైద్యాలకు అవకాశంఇవ్వకుండా దూరంగా ఉండాలని మాజీ సైనికవైద్యాధికారి కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి సూచించారు. శనివారం కల్నల్ బిక్షపతి పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ఎలాంటి పాముకాటు వేసినా కాలయాపన చేయకుండా, తగిన సమయంలో వైద్యులను సంప్రదించి విషం నివారణకు మందులు తీసుకోవాలని, ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. పాము కాటు వేయడంతో నాటు వైద్యంపై ఎక్కువ దృష్టి పెడుతున్నారని, నాటు వైద్యం వల్ల కాలయాపన కావడం ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని వివరించారు. పాముకాటుకు, తేలుకాటుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో విరుగుడు మందు అందుబాటులో ఉంటుందన్నారు. నాటువైద్యంతో చికిత్స కాదని మరణానికి దారితీస్తుందన్నారు.మారుతున్న పరిస్థితులకనుగుణంగా శాస్త్రీయ వైద్యంపై దృష్టి పెట్టి ప్రాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. పాము కాటు వల్ల కోసుడు, కొరుకుడు, పీల్చుడు లాంటి వాటికి ప్రాధాన్యత ఇస్తారని, పాము కాటు వేయడంతో పసుపుచల్లుతారని, నిమ్మకాయలు నడుముకు చుట్టి, వేప ఆకులు తినిపిస్తూ, మంత్రాల పేరుతో కాలయాపనకు పాల్పడతారని అన్నారు. వీటన్నింటివల్ల ప్రాణాలకే ప్మాదం ఏర్పడుతుందని వివరించారు. పాముకాటుతో కాలయాపన చేయడం వల్ల నరాలకు, గుండెకు విషం అందుతుందని చనిపోయేందుకు దోహదపడుతుందని అన్నారు. శాస్త్రీయ వైద్యాన్ని మరచి మూఢవిశ్వాసాలతో నాటువైద్యానికే ప్రాధాన్యత ఇవ్వడం మంచిది కాదన్నారు.

పాముకాటు వల్ల అవయవాలను కదిలించరాదని, పాముకాటు వేసినచోట ఎటువంటి చికిత్స చేయరాదని సూచించారు. ఎలాంటి పాము కరిచినా ఆందోళన చెందవద్దన్నారు. రక్తపింజర కరిస్తే కరిచిన చోటుతోపాటు మానవుని నవరంధ్రాల ద్వారా రక్తం కారుతుందని తెలిపారు. రక్తపింజర కరిచిన చోట మాంసం మురిగి పోతుందని తెలిపారు. గంట రెండు గంటల వ్యవధిలో మాంసం ఉడుకుతుందని వివరించారు. ఎలాంటి పాము కరిచిన నాటు వైద్యాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా శాస్త్రీయ వైద్యం కొరకు వైద్యులను ఆశ్రయించాలని సూచించారు.

పురుగుల మందుసేవించిన వారికి నాటువైద్యం వద్దు...

క్షణికావేశాలతో పురుగుల మందు తాగిన వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లో నాటు వైద్యం చేయరాదని కల్నల్ బిక్షపతి సూచించారు. పురుగుల మందు తాగిన వ్యక్తులకు పెండ, పసుపు, చింతపండు కలిపి ప్రథమ చికిత్స పేరుతో తాగిన విషం బయటకు రావడానికి తాపిస్తారని తెలిపారు. పురుగుల మందు తాగిన వ్యక్తులకు నాటు వైద్యం చేస్తే ఊపిరితిత్తులు, కిడ్నీలు, కాలేయం తో పాటు శరీరంలోని అవయవాలు పూర్తిగా దెబ్బతింటాయని, మత్యువుకు దారితీస్తుందని తెలిపారు.

పెండ, పసుపు, వేపాకు, చింతపండు ప్రాథమిక చికిత్స పేరుతో నాటు వైద్యం చేస్తారని తెలిపారు. పురుగుల మందు తాగిన వ్యక్తులకు ఆసుపత్రుల్లో పైపుల ద్వారా విషయాన్ని తీసి విరుగుడు మందు అందిస్తారని తెలిపారు. నాటు వైద్యాలకు దూరం ఉంటూ ప్రాణాలను కాపాడుకునేందుకు వైద్యులను ఆశ్రయించాలన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : నాగపురి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అభివద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్‌గౌడ్ అన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన రూ.9 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద బాధితులకు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పంపిణీ చేశారు. స్థానిక ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరు చేయించి చెక్కులను లబ్ధిదారులకు జనగామలో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమలో పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుమహేందర్, జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బన్సీలాల్ నాయక్, జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూడల సిద్దయ్యగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామీర్ పేట నర్సింగరావు, కరుణాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు చిర్ర సత్యనారాయణరెడ్డి, కొన్నే మహేందర్‌రెడ్డి, అర్జుల సుధాకర్ రెడ్డి, దాసరి శేఖర్, వెంకిర్యాల రవి, మాజీ సర్పంచ్ నరేందర్ యాదవ్, యశ్వంతపూర్ శ్రీనివాస్, గోపరాజు పల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వావసుకు స్వాగతం

- పంచాంగ శ్రవణాల వేదిక ఉగాది
- తీయని వేళ్ళకు పానకమే అనుబంధాల మకరందాలు



నవతెలంగాణ-పాలకుర్తి

తెలుగు నూతన సంవత్సర ప్రారంభపు తొలి రోజును ఉగాదిగా జరు పుకుంటాము. ఉగాది పండుగ అంటేనే శిశిరపు విడుపున ఉదయించిన వసంతానికి కోయిలకూతలతో ఆహ్వానం. రాలిన ఆకుల స్థానంలోనే ఆకుపచ్చని చీరగట్టిన కొత్తచిగుళ్ళసంబరం. ఎటు చూసినా నూతన తెలుగు సంవత్సర ఆగమన కోలాహలం. చిన్నా, పెద్దా అందరిలో నవ జీవన ఆరంభపు ఉరకలు వేసే ఉత్సాహం ఉగాది. వేపపూత, మామిడి కాతమమతల మధుమాస వీచి కలవుతాయి. తీయని బెల్లపు పానకమే అనుబంధాల మకరందాలకు ఆనవాళ్ళయి ఊరిస్తాయి. తీపి, చేదు, వగరు, ఉప్పు, కారం, పులుపు, ఆరురుచుల ఉగాది పచ్చడిలో కలగలిసిన ఆరు గుణాల మేళవింపుతో చైత్రమాసారంభాన కొత్త సంవత్సరపు సంబరం మన ముందుకు వస్తుంది. శుభాకాంక్షల వెల్లువలో మనసులనే కాదు అనుబంధాలను పెనవేస్తూ మనుషులనూ కలుపుతుంది. ఆ మని ఆగమనంతో ప్రకతి నిత్యానంద జ్యోత్స్నయైగోచరిస్తుంది. గుప్పెడు మల్లె ల గుబాళింపులు వేసవి తాపాల్ని చల్ల బరుస్తాయి. లేతమామిళ్ళపై వాలిన చిలుకల పలుకులు,మావికొమ్మలపై కొంటె తుమ్మెదల ఘంకారాలు, పూలపుప్పొడులపై మధుపములమురిపాలు ఒడి నింపుకొని యేతెంచే ప్రకతి రమణీయత మనసులను ఆకట్టుకొంటుంది. యేడాదంతా మంచే జరగాలి అనే ఆకాంక్షలు మనోరథాలపై ఊరేగు తాయి. పంచాంగ శ్రవణాల వేడుక విశ్వావసు నామ సంవత్సరపు రాశి ఫలాలు, ఆదాయ వ్యయాల సంగతులు తెలుసుకుంటాయి. కలికాలపు మనోవికారాలేవీ దరిచేరనీయక చైత్రం నుండి ఫాల్గుణ మాసాంతముదాకా అమాసలనే కాదు పున్నాలనూ, వెన్నెల్లెల్లనూ జీవితాన మధురంగా పల్లవించనీయమని జనుల హదయాల్లో బలమైన కోరికలవుతాయి.

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు కలెక్టర్ విజువల్ భాషా షేక్ శనివారం ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని, శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని, ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో పండుగ ను ఆనందం గా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

ఉగాది శుభాకాంక్షలు : ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజక వర్గ ప్రజలకు స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నేటి నుంచి తెలుగు సంవత్సరం ప్రారంభమవుందని.. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ శుభం కలగాలని, కోరికలు నెరవేరాలన్నారు. కొత్త సంవత్సరంలో సమృద్ధిగా వానలు కురిసి, రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలన్నారు. ఉగాదిని సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-నర్మెట్ట

జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి నర్మెట్ట మండలంలోని హ న్మంతాపూర్, బొమ్మకూర్, ఇ సుకబాయి తండా, అమ్మాపు రం గ్రామాల సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ.84,500లు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్మెట్ట మండల అధ్యక్షులు చింతకింది సురేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండి.గౌస్, మంకేన ఆగిరెడ్డి, పండుగ మల్లేష్, ఇట్టబోయిన రమేష్, పగడాల నర్సయ్య, గడపురం శిరధ్ గారలు పాల్గొన్నారు.

టెన్నిస్ వాలీబాల్ పోటీల్లో విద్యార్థినీల ప్రతిభ



నవతెలంగాణ-పాలకుర్తి

జాతీయస్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీల్లో మండలంలోని గూడూరు గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినీల పతిభను కనబరిచారని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రేణుకరాథోడ్ తెలిపారు. టెన్నిస్ వాలీబాల్ పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థినీలకు శనివారం పాఠశాలలో సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ సందర్భంగా రేణుక రాథోడ్ మాట్లాడుతూ గురుకుల పాఠశాల నుండి 2024 డిసెంబర్ 31 నుండి 2025 జనవరి 2 వరకు ఉత్తర ప్రదేశ్ లోని గాజుపురాణ లో జరిగిన జాతీయస్థాయి పోటీలకు గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీలు బానోతు నవీన, అజ్మీరా వెన్నెల, గుగులోతు సుజాత, 9వ తరగతి చదువుతున్న కొర్ర జాహ్నవి, ఏడవ తరగతి చదువుతున్న గుగులోతు సాత్విక ప్రతిభను కనబరచడంతో ఆన్లైన్ ద్వారా సర్టిఫికెట్లను పాఠశాలకు అందజేశారని తెలిపారు. జాతీయస్థాయిలో ప్రతిభను కనబరిచిన విద్యార్థినీలను ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్, పాఠశాల పిఈటి మాచర్ల సుస్మిత తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన గీతా కార్మికుడు బెల్లంకొండ సోమయ్య ఇటీవలే విద్యుత్ అగాధంతో మతి చెందడంతో శనివారం కాట బత్తిని లలిత సహకారంతో అమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్ 25 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దాతల సహకారంతో పేదల కుటుంబాలకు చేయూతనిస్తున్నామనితెలిపారు. పేదలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. కాటబత్తిని లలిత పుట్టినరోజు సందర్భంగా మతుని కుటుంబాన్ని ఆదుకునేందుకు సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జనరల్ సెక్రటరీ జీడి హరీష్, కోశాధికారి ఒర్రె కుమార స్వామి, సభ్యులు తాళ్లపల్లి రత్నాకర్, పెండ్లిభాస్కర్, మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విలేఖరికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-మహబూబాబాద్



పాలకుర్తి నియోజకవర్గం వంగరకు చెందిన నమస్తే తెలంగాణ విలేకరిపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనా యించి జైలుకు పంపగా శని వారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారిని మహబూబాబాద్ సబ్ జైలులో కలిసి పరామర్శించారు. వారి వెంట మహబూబాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, నాయని రంజిత్, మార్నేని రఘు, లూనావత్ అశోక్, దౌలాగర్ శంకర్, అంబాల శివ, హరి గంధం ఉప్పలయ్య, షరీఫ్, రాం చందర్‌లు పాల్గొన్నారు.

ప్రైవేటు వ్యక్తులపై చర్య తీసుకోవాలి

- కమిషనర్ కు ఫిర్యాదు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణ 11వ వార్డు భవాని నగర్ తండా వాసులకు ఉన్న స్మశాన వాటికను డంపింగ్ యార్డ్ గా మారుస్తున్న ప్రైవేట్ వ్యక్తులు వ్యక్తులపై చర్య తీసుకోవాలని కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ అనుబంధం ఆదివాసి సంఘం జిల్లా అధ్యక్షుడు బోడ రవి కుమార్ మాట్లాడారు. మహబూబాబాద్ పట్టణంలోని కొందరు ప్రైవేట్ వ్యక్తులు చెత్తని నిజాం చెరువుకి అనుకొని ఉన్న 11 వ వార్డు భవాని నగర్ కు సంబంధించిన స్మశాన వాటికలో చెత్త డంపింగ్ చేయడం వలన తండాకు సంబంధించిన వ్యక్తులు చనిపోయిన సమయంలో దహన కార్యక్రమం, కర్మకాండలు చేయడం కోసం ఉపయోగించే దారి పూర్తిగా చెత్తతో మూసివేయబడి దుర్వాస వస్తుందన్నారు. తండావాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కమిషనర్ స్పందించి చెత్త వేయడం నిలిపివేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తండా వాసులు బోడ రమణ, బానోతు కిషోర్, ధర్మసోత్ బాలాజీ బట్టు లాలు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



- ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:

రాష్ట్రంలోని పేదల సొంతింటి కల నెరవేర్చడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మండలంలోని పోచారంలో శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు భద్రతతో కూడిన నివాస స్థలం కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతాయన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఇంటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా లక్షలాది కుటుంబాలకు కల తీరుతుందన్నారు. ఇది కేవలం నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదు, అది సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ సంచలనాత్మక నిర్ణయం గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వసతులతో కూడిన గృహ నిర్మాణానికి బలమైన పునాది వేస్తుందన్నారు. ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, మండల ఇన్‌ఛార్జ్ విజయ్ పాల్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, బానోతు గోపాల్ నాయక్, సీనియర్ నాయకులు దుంపల శ్యాం, ముత్తినేని శ్రీనివాస్, బానోతు వెంకన్న, తోటకూరి శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రంగు మురళీగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఓరిగంటి సతీష్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సీతారాంనాయక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కాలేరు కరుణాకర్, అధ్యక్షులు మండల యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ, మండల యూత్ ఉపాధ్యక్షుడు ఆవుల మహేష్, మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకుల సమ్మయ్య గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దెల యాకన్న, వెంకన్న, గోపాల్ గ్రామ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ప్రవీణ్, బండారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం





నవతెలంగాణ-బయ్యారం:

మండల ఉమ్మడి గ్రామ పంచాయితీ పరిధిలో నూతనంగా నిర్మించిన రెండు 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్లు, మూడు 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్లను శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా "లో వాల్టేజ్" విద్యుత్ అంతరాయంతో మండల కేంద్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వారి దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులతో మాట్లాడి రెండు 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్లను, మూడు 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయించామన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, మండల నాయకులు తగిరే సత్తిరెడ్డి, చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ మంగీలాల్, మహిళా జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి లక్ష్మి, మండల మహిళ అధ్యక్షులు తగిరే నిర్మలారెడ్డి, విద్యుత్ అధికారులు ఎస్సీ నరేష్, డీఈ విజయ్, ఎఈ సుమన్, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- ఎమ్మెల్యేకు కోరంకు వినతి పత్రం అందజేత

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం మండలంలోని జగ్గుతండా పంచాయతీ పర్యటనలో భాగంగా స్థానిక యువకులు ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. జగ్గుతండా పంచాయతీ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న ఒంటెద్దు పోకడ గురించి తెలియజేశారు. జగ్గుతండా పంచాయతీలో ఎమ్మెల్యే గెలుపు కొసం అహర్నిశలు కష్టపడి పని చేసిన కార్యకర్తలను కనీసం పట్టించుకోకుండా కొంతమంది ఒంటెద్దు పోకడ పోతున్నారని తెలియజేశారు. పంచాయతీ అభివృద్ధిలో భాగంగా చేసే పనులలో బేధాలు చూపిస్తూ, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కష్టపడ్డ కార్యకర్తల అభివృద్ధిలో భాగంగా అభివృద్ధి నిధుల నుండి రోడ్లు పెట్టిస్తే ఈపంచాయతీలో రోడ్లు పెడితే మేమే పెట్టాలని మేము పెట్టిన రోడ్లను ఆ లిస్ట్ లో నుంచి తీపించారాని ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులు దగ్గర నుంచి మొదలు పెడితే ఎంతోమంది కార్యకర్తల వరకు కొంతమంది స్థానిక నాయకులు కనీస ప్రాధాన్యత ఇవ్వడం లేదని వారు వివరించారు. పార్టీకి, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఏది ఉన్నా ఒక్కరిద్దరూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ, అడిగిన వారిని బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలియజేశారు. ఈవిషయంపై ఎమ్మెల్యే స్పందిస్తూ, ఏ సమస్య ఉన్నా నేరుగా తన దగ్గరకు రావాలని, ప్రజలకు మంచి చేయడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానన్నారు.

గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని మడిపల్లి గ్రామంలో రూ.12 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు చిత్తశుద్దితో కృషి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయిందని విమర్శించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల మౌళిక సౌకర్యాల కల్పనకు చిత్త శుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు విజయపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ అచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్‌ఛార్జ్ చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మడిపల్లి గ్రామ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, నాయకులు చాపల బాపురెడ్డి, చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, రామచంద్రయ్య, జినుగ సురేందర్ రెడ్డి, శ్రావణ్ కుమార్, భిక్షం గౌడ్, గజానంద్, నలుగురి రామలింగం, వెంకటేశ్వర్లు, వేల్పుల వెంకన్న, వేల్పుల ఐలయ్య, సాయి మల్లు, జక్క రాంరెడ్డి, పాపిరెడ్డి, నల్ల మాస సంపత్, జగన్ యాదవ్, మీనా రెడ్డి, వెంకటస్వామి,పుల్లయ్య, అశోక్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

గప్‌చుప్‌గా..భ్రూణ హత్యలు..!



- తొర్రూర్ కేంద్రంగా వెలుగు చూస్తున్న సంఘటనలు
- వైద్యాధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

నవతెలంగాణ-తొర్రూర్

లింగ నిర్ధారణ, అబార్షన్లు చేయడం నేరమని చట్టాలు చెబుతున్నాయి. అయినా కాసులకు కక్కుర్తి పడి కొందరు వైద్యులు సంబంధిత అధికారులను మచ్చిక చేసుకుని వారి కార్యకలాపాలు యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇందుకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో ఈనెల 21న వెలుగు చూసిన ఘటన నిదర్శనంగా నిలుస్తోంది. ఇంత జరిగినా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, బాధితులకు సహాయం చేయకపోగా, ఆసుపత్రుల యాజమాన్యానికి కొమ్ము కాస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అబార్షన్‌లకు తెగబడుతూ ధనార్జనే ధ్యేయంగా చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల బస్టాండ్ సమీపంలో ఓ ఆస్పత్రిలో జరిగిన సంఘటన మరువకముందే గుర్తుతెలియని శిశువు మురుగు కాలువలో లభ్యమైన సంఘటన చోటు చేసుకుంది. తొర్రూర్ పట్టణంలో ప్రవేట్ హాస్పటల్, క్లినిక్‌లలో జరుగుతున్న ప్రభుత్వ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం గాని, విచారణలు చేసి బాధ్యులైన వారిపై కేసులు పెట్టి, కఠిన చర్యలు తీసుకున్న సందర్భాలు లేవు. ఇటీవల పట్టణంలో జరిగిన ఘటనను తెలుసుకొని ఐసీడీఎస్, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్, పోలీస్ అధికారులు వచ్చి ప్రవేట్ క్లినిక్ లో జరిగిన అబార్షన్ పై ఎంక్వయిరీ చేసి, మాయమాటలు చెప్పి మైనర్ బాలికను గర్భవతి చేసిన వ్యక్తి, ప్రోత్సహించిన బాలిక తల్లిపై కేసు నమోదు చేయాలని తొర్రూర్ పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీస్ అధికారులు ఆసుపత్రి యాజమాన్యంపై, బాలిక గర్భం దాల్చడానికి కారణమైన వ్యక్తిపై, దీనిని పురమాయించిన అమ్మాయి తల్లిపై ఫోక్సో కేసు నమోదు చేశారు. ఇంతవరకు బాగానే ఉన్నా అసలు ప్రైవేట్ క్లినిక్‌లో అబార్షన్ చేసిన ప్రైవేట్ ఆస్పత్రి సిబ్బందిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దీని వెనక ఉన్న మర్మమేమిటో అని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు చొరవ తీసుకొని ఆ ఆస్పత్రి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు తొర్రూర్ పట్టణంలో ఉన్న ప్రైవేట్ హాస్పటళ్లలో జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తొర్రూర్ పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న ఆగడాలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నోటీసులు ఇచ్చాం

తొర్రూర్ పట్టణంలోని అమ్మ ఆసుపత్రిలో జరిగిన సంఘటనపై జిల్లా వైద్యాధికారి డాక్టర్ గుండాల మురళీధర్‌ను వివరణ కోరగా అమ్మ ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు జారీ చేశామని తెలిపారు. వారి వివరణ వచ్చిన తర్వాత, పూర్తి విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

-డాక్టర్ గుండాల మురళీధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

అభివృద్ధి పథంలో శ్రీదుర్గా మండల సమైక్య

- అధ్యక్షురాలు అజ్మీరా వసంత

నవతెలంగాణ-మరిపెడ



సీఎం రేవంత్ రెడ్డి వచ్చినాక మహిళా సంక్షేమానికి పెదపీటవేశారని ఈనేపథ్యంలోనే మరిపెడ మండల శ్రీదుర్గ మండల సమైక్య సంఘం అభివృద్ధి పథంలో పయనిస్తున్నట్లు అధ్యక్షురాలు అజ్మీర వసంత, కార్యదర్శి-ఎర్రోజు మంజుల, కోశాధికారి-కాగితం కృష్ణవేణిలు తెలిపారు. వారు "నవ తెలంగాణ"తో మాట్లాడుతూ సామాజిక పెట్టుబడి సాయం కింద 38 గ్రూపులకు రూ.35 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. 400 సంఘాలకు బ్యాంకు రుణ సహాయం కింద సుమారు రూ.37 కోట్లు మహిళలకు అందించినట్లు వివరించారు. ఎంటర్‌ప్రైజెస్ బిజినెస్ పథకం కింద సుమారు 550 మంది మహిళామణులకు వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలోని 51 స్కూళ్లకు 2008 విద్యార్థులకు యూనిఫామ్ తయారుచేసి ఒక్కొక్క విద్యార్థికి రెండు జతలు చొప్పున 4008 మండల సమైక్య ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. తద్వారా బాలికలకు 990 మందికి,1014 బాలురులకు 1014 మందికి యూనిఫామ్ కుట్టించి విద్యార్థులకు అందించినట్లు వివరించారు. ఈకుట్టు మిషన్ ద్వారా 35 మంది మహిళలకు ఉపాధి దొరికిందన్నారు. వచ్చే సంవత్సరం కూడా విద్యార్థులకు యూనిఫామ్‌లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు మండల సమైక్య సంఘం ప్రతినిధులు తెలిపారు.

నాలుగు గ్రామాల సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్...

మరిపెడ మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో 2 గ్రామైక్య సంఘాలకు, గాలివారి గూడెం గ్రామంలో 2 రెండు గ్రామైక్య సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ మంజూరుకు సిఫారస్ చేసినట్లు తెలిపారు. భూసేకరణ జరిగిందని త్వరలో మంజూరు కానున్నట్లు తెలిపారు. ఒక్కొక్క సంఘానికి 15 మందికి తగ్గకుండా ఉపాధి దొరికే అవకాశాలు ఉన్నాయని వారు వివరించారు.

వీరారంలో పౌల్ట్రీ మదర్ యూనిట్ ఏర్పాట్లు

మరిపెడ మండలం వీరారం గ్రామంలో సుమారు 1000 నాటు కోళ్ల పెంపకం యూనిట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఒక్కొక్క కోడి రెండు కిలోలు వరకు పెరిగినట్లు తెలిపారు. వాటి కోడుగుడ్లు, మాంసం తినడం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటారని వారు తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్..

మండల సమైక్య సంఘం ఆధ్వర్యంలో ఇందిర మహిళ శక్తి క్యాంటీన్ రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్‌లు ప్రారంభించినట్లు తెలిపారు. ఈక్యాంటీన్ ద్వారా రోజు పదిమంది కి ఉపాధి లభిస్తుందన్నారు. మహిళలకు ప్రభుత్వం ఏ కార్యక్రమం ఇచ్చినా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మండల సమైక్య సంఘం అధ్యక్షురాలు అజ్మీరా వసంత, కార్యదర్శి ఎర్రోజు మంజుల, కాగితం కృష్ణవేణిలు తెలిపారు.

ఉపాధి హామీ కూలీలకు సరైన వసతులు కల్పించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.యాకుబ్

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



ఉపాధి హామీ పనుల దగ్గర కూలీలకు సరైన వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అమ్మాపురం గ్రామంలో పని ప్రదేశాల్లో వారు పర్యటించి, పనుల దగ్గర సౌకర్యాలను పరిశీలించిన అనంతరం యాకూబ్ మాట్లాడుతూ గ్రామాలలో కూలీలకు పని లేని సమయంలో ఉపాధి హామీ పనులను వేగవతం చేసి వలసలను అరికట్టే అందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని, జాబ్ కార్డులను ఏరివేసే చర్యలను చేపట్టి గ్రామాల్లో కూలీలను పనికి దూరం కుట్రలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో నిధులకు కోత విధించడన్ని వ్యతిరేకించారు. పని ప్రదేశాల్లో ఎస్ఎంఎస్ పంపడం ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేయాలని నిబంధన విధించడం సరైంది కాదన్నారు. వేతనాలు చాలా దారుణంగా పడిపోయాయని 100 నుంచి 150 రూపాయలకి మించి కూలీలకు అందని పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో పనులు గిట్టుబాటు లేదని భావన తీసుకొచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధి హామీ పథకానికి ఏటా కేటాయింపులు తగ్గించడమే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి కూలీలకు సరైన వేతనం, సరైన సౌకర్యాలు కల్పించాలని సకాలంలో బిల్లులు చెల్లించాలని లేనిఎడల వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు అరుణ, వెంకన్న, సుధాకర్, వెంకటమ్మ, సాయిలు, అలివేల, బొల్లం బొందమ్మ, రాజమ్మ, విజయ, కిన్నెర నరసమ్మ, సత్తెమ్మ, కడెం వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

యాకూబ్ జానీ కుటుంబానికి అండగా నిలుస్తాం

నవతెలంగాణ-గార్ల:



అనేక సంవత్సరాల పాటు జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగి, స్టాంపు పేపర్‌లు రాస్తూ జీవనం సాగిస్తూ మరణించిన సీనియర్ మాజీ జర్నలిస్ట్ యాకూబ్ జానీ కుటుంబానికి అండగా ఉంటామని టీయూడబ్ల్యూజే (ఐజెయూ) జిల్లా అధ్యక్షులు సీహెచ్. శ్రీనివాస్ తెలిపారు.యాకూబ్ జానీ మతదేహంపై శనివారం (ఐజేయూ) జిల్లా, బాధ్యులు, స్థానిక జర్నలిస్ట్ లతో కలిసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జర్నలిస్ట్‌గా అనేక సంవత్సరాలు పనిచేసినప్పటికీ పేదరికంతో ఇబ్బంది పడుతున్న యాకూబ్ జానీ కుటుంబానికి అంత్యక్రియల కోసం అత్యవసర సహాయంగా టియుడబ్ల్యూజే(ఐజేయూ) మండల శాఖ పక్షాన రూ.6వేలను అందజేసారు. యాకూబ్ జానీ కుటుంబ పరిస్థితిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వ పరంగా పక్కాగృహం, పెన్షన్ సౌకర్యంతో పాటు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేసేందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి కృషి చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు నేలం శ్రీనివాస్, కార్యదర్శి రూపన్ శంకర్, కోశాధికారి శ్రీకాంత్, యూనియన్ జిల్లా నాయకులు రావూరి ప్రశాంత్, షేక్ బుడాన్, తోడేటి రాము, మండలం యూనియన్ బాధ్యులు, జర్నలిస్ట్‌లు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, నామా సైదులు తదితరులు ఉన్నారు.

నేడు కొండలమ్మ జాతర ఉత్సవాలకు హాజరు కానున్న ఎమ్మెల్యే కోరం

నవతెలంగాణ-గార్ల:



మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న కొండలమ్మ జాతర మహోత్సవాలకు ఆదివారం ఉదయం 10 గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరు కానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహా జాతర ఉత్సవానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై కొండలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈకార్యక్రమానికి మండల మాజీ ప్రజా ప్రతినిధులు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ

సీసీ రోడ్డు పనులతో గ్రామంలో అంతర్గత రోడ్లు మెరుగుపడతాయని పంచాయతీరాజ్ ఏఈ కె.అజయ్ అన్నారు. మండలంలోని లచ్చ తండ గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించారు. నేషనల్ హైవేరోడ్డు నుండి మారమ్మ గుడి వరకు 120 మీటర్ల సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈరోడ్డు రైతులకు, గ్రామ ప్రజలకు అంతర్గత రహదారిగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పనులు నాణ్యతగా ఉండాలని ఏఈ సదర్ కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుగులోత్ నరేందర్ నాయక్, బానోత్ భీమ్లా, గూగులోత్ హేమ, బానోతు వీరభద్రం, రమేష్, కిషన్, గూగులోతు వెంకన్న లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.





ఉగాది వేళ నవ సంకల్పానికి నాంది పలకాలి

- బోప్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరు సుధాకర్

నవతెలంగాణ-తొర్రూర్

ఉగాది పర్వదినం సందర్భంగా నవ సంకల్పానికి నాంది పలకాలని బోప్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని పాటి మీది ఆలయంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగాన్ని బ్రాహ్మణ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం ప్రజలకు సుఖసంతోషాలను కలిగిస్తుందని తెలిపారు. ఉగాదిలో ముఖ్యమైనది షడ్రుచుల సమ్మేళనమని, జీవితంలో ఎదురయ్యే సుఖదు:ఖాలను ఒకే విధంగా స్వీకరించాలని విషయాన్ని ఈ పండుగ తెలియజేస్తుందన్నారు. ఉగాది నాటి ఆచారాల్లో పంచాంగ శ్రవణం ముఖ్యమైనదని, సంవత్సరంలో జరగబోయే శుభాశుభాలు, లాభనష్టాలు, ఆదాయ ఫలితాలు, వర్షపాతం, పంటలు, వ్యక్తుల జాతక ఫలితాలు, అనేకానేక విషయాలు పంచాంగం ద్వారా తెలుసుకోవచ్చన్నారు. బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏటా ఉగాది పంచాంగాన్ని ప్రజల ముందుకు తీసుకు వస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్‌శర్మ, తొర్రూర్ మండల బ్రాహ్మణ సమితి అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొల్లావఝ్జుల రమేష్ శర్మ, వెన్నప్ప మోహన్ శర్మ వీవీ శర్మ అడ్లూరి సోమేశ్వర శర్మ, అలహరి శ్యాంసుందరాచార్యులు, కాటూరి కృష్ణమాచార్యులు, గోవర్ధనం రామాచార్యులు, రేణిగుంట్ల శివశర్మ, కైంకర్యం క్రాంతికుమార్ ఆచార్యులు, కురికాల శేషు, అన్నావఝ్జుల రాంబాబులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-పెద్దవంగర:



మద్యానికి బానిసై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలో శనివారం జరిగింది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన రంగు రమేష్ (35) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. శనివారం ఉదయం ఇంట్లో మద్యం కోసం డబ్బులు అడిగితే ఇవ్వకపోవడంతో మనస్తాపానికి గురై ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు యశస్వినీతో పాటు, మూడు నెలల పాప ఉన్నారు. భార్య సరస్వతీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

యాకూబ్‌జానీ కుటుంబానికి యాభైకేజీల బియ్యం అందజేత

నవతెలంగాణ-గార్ల:

మండల కేంద్రానికి చెందిన సీనియర్ మాజీ విలేకరి యాకూబ్ జానీ ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా మృతుడి కుటుంబానికి ఎస్సై ఎస్‌కే.రియాజ్ పాషా ఆధ్వర్యంలో పోలీసులు 50 కేజీల బియ్యంతో పాటు, రూ.2500 నగదును ఆర్థిక సాయంగా శనివారం అందజేసి ధాతృత్వం చాటుకున్నారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిరుమలరావు, రైటర్ శ్రీను, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మచ్చర్ల గ్రామపంచాయతీ కొమరం భీమ్‌నగర్ కు చెందిన నూనావత్ అంసీ ఇంటి నుండి వెళ్లిపోవడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై గిరిధర్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు అంసి వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తుండేది. ఈక్రమంలో తన భర్త తో గొడవ జరగడం వలన మార్చి 28న శుక్రవారం ఉదయం 7 గంటలకు ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయిందని కుమారుడు మంగీలాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

వెల్లువిరిసిన 'వసంతం'

నేడు ఉగాది పండుగ



నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలుగు ప్రజలకు అత్యంత ప్రీతి పాత్రమైన ఉగాది పర్వదిన వేడుకలను నేడు ఆదివారం శ్రీ విశ్వావసు సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలుగు సంవత్సరాది సంబరాలు ఘనంగా నిర్వహించుకొనున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు. పల్లెల లోగిళ్లలో పచ్చదనం,రైతన్నలు ఏరువాక ప్రారంభానికి సూచి కగా, ఆరు షడ్రుచులతో పచ్చడి,పిండి వంటకాలు తదితరవి ఉగాది పర్వది నాన్ని రైతులు ఘనంగా జరుపుకుంటారు. అన్ని వర్గాల ప్రజలు ఉగాది ఉత్సాహంలో ఉరకలేసి పల్లె,పట్నం తేడా లేకుండా వసంత ఎళీశీతువు ప్రా రంభోత్సవంతో ఉగాది పచ్చళ్ళు రుచి కమ్మదనంతో నోరూరించనుంది. వేగు వజామునే మహిళలు నిద్రలేచి తమ ఇంటి ఎదుట వాకిళ్ళు శుభ్రం చేసి రంగురంగుల ముగ్గులతో అలంకరించనున్నారు.ప్రతి ఇంట్లో పచ్చని మామిడి తోరణాలు, రంగురంగుల పులదండలు వెల్లివిరుస్తాయి. పిల్లలు,ెపద్దలు తెలుగు సాంప్రదాయం వెల్లివిరిచేలా తెలంగాణ సాంస్క తి చాటేలా దుస్తులు ధరించి సందడి చేయనున్నారు.ఉదయం ప్రతి ఇంట్లో షడ్రుచుల ఆరు రకాల రుచులతో ఉగాది పచ్చడి చేసుకొని అరగించనున్నారు. వేకువ జామున పిల్లలు, పెద్దలు నువ్వుల నూనెతో తలంటుకొని స్నానాలు ఆచరించి కంకణాలు ధరించి కొత్త పాత్రలో కొంగొత్త మామిడి కాయలు,కొత్త చింతపండు, కొత్త బెల్లం, వేప పూవు,ఉప్పు,కారంతో కలిసి నోరూరించే ఉగాది పచ్చడి తాగనున్నారు. ఉగాది పచ్చడి సర్వ రోగాలకు నిరోధించ డానికి పని చేస్తోందని ప్రజల ప్రగాఢ నమ్మకం.

పంచాంగ శ్రవణంలో పాల్గొనాలి : ఈవో మహేష్



నవతెలంగాణ-కాళేశ్వరం

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో జరగనున్న పంచాంగ శ్రావణంలో భక్తులందరూ పాల్గొనాలని ఈవో మహేష్ అన్నారు. ఆలయంలో సాయంత్రం 5. 30గంటలకు ఆలయ వేద పండితులు, అర్చకుల చేత నూతన సంవత్సరం పంచాంగంని భక్తులకు తెలుపనున్నట్లు తెలిపారు. అలాగే భక్తులకు ఉగాది శుభాకాంక్షలు తెలియ జేశారు. వచ్చిన భక్తులకు పంచాంగం అనంతరం ప్రసాదం ఇవ్వనున్నట్లు తెలిపారు.

సన్నబియ్యం పంపిణీ అమలైతే..

మండలంలో 24,226 మందికి లబ్ధి



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉగాది పండగ పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆహారభద్రత కార్డు దారులకు ఏప్రిల్ 1నుంచి సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించి నట్లుగా తెలుస్తోంది. సన్నబియ్యం పంపిణీ అమలైతే మండలంలోని 15 గ్రామపంచాయతీల పరిధిలో 24,226 మంది రేషన్ కార్డులున్న లబ్ధిదారులు ఇక లబ్ది పొందనున్నారు.అలాగే సన్నబియ్యం కొనుగోలు చేయలేని పేదలకు ప్రభుత్వ నిర?యంతో ప్రయోజనం చేకూరనుంది. ప్రభుత్వం దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో పేదల లాభం దేవుడెరుగు కానీ పల్లెల్లో అక్రమ రేషన్ బియ్యం దందా మూడు పువ్వులుగా, ఆరు కాయ లుగా సాగింది. ప్రభుత్వ నిర?యంతో అక్రమ రేషన్ దందాకు అడ్డుకట్ట పడే అవకాశముందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఆహారభద్రత కార్డుదారులకు ప్రభుత్వం చౌకధ రల దుకాణాల ద్వారా ఒక్కో వ్యక్తికి ఆరు కిలోల చొప్పున బియ్యం అందజేస్తోంది. ఇవి దొడ్డువి కావడంతో చాలా మంది వీటిని తినడానికి ఇష్టపడటం లేదు. అలాంటి వారు తమకు రావాల్సిన కోటా బియ్యంను డీలర్లకే కిలో రూ.8 నుంచి రూ.10 చొప్పున విక్రయించేస్తున్నారు. ఇలా కొను గోలు చేసిన బియ్యంను డీలర్లు వ్యాపారులకు రూ.20 నుంచి రూ.22 చొప్పున విక్రయిస్తున్నారు. మరి కొంత మంది బియ్యంను నెలల తరబడి నిల్వ చేసి తమ ఇంటి వద్దకు ఆటోలతో వచ్చే వారికి అమ్ముతున్నారు. పేదలకు అందాల్సిన ఈ రేషన్ బియ్యంను దళారులు, వ్యాపారులు కలిసి మహారాష్ట్రకు లారీల్లో తరలించి సొమ్ము చేసుకుం టున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో ఈ దందా యథేఛగా సాగతూ వస్తోంది. తాజాగా సన్నబియ్యం పంపిణీ ద్వారా ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడనుందనే అభి ప్రాయం వ్యక్తమవుతుంది. గత ప్రభుత్వం సన్నబియ్యం రెండుమూడు నెలలు పంపిణీ చేసినప్పటికీ అందులో నూకలు, తౌడు రావడంతో పేదలు తినకుండా వ్యాపారులకు విక్ర యించారు. ఈ క్రమంలో ప్రస్తుత ప్రభుత్వం పంపిణీ చేయనున్న బియ్యంపై కార్డుదారుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కొత్త కార్డుదారులకు నిరాశే..

ప్రభుత్వ నిర్ణయంపై ఆహారభద్రత కార్డుదారుల్లో ఆనందం వ్యక్తమవు తుండగా కొత్తకార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి మాత్రం నిరాశే మిగులుతుంది. కొత్త కార్డుల జారీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ గా మండలానికి ఒక గ్రామం చొప్పున మండలంలో నాచారం గ్రామంలో 61 మందికి మాత్రమే జారీ చేసింది. వాటికి బియ్యం కోటా కూడా విడుదల చేసింది. మిగతా గ్రామాల వారికి కార్డులు జారీ చేయనుం డగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రక్రియకు బ్రేక్ పడింది. కార్డులు రాకపోవడంతో వారికి సన్నబియ్యం పొందే అవకాశం లేకుండా పోతుంది.

యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొండంపేట,తాడిచెర్ల చెరువులు,కుంటల్లో సహజ సంపదను అక్రమార్కులు కొల్లగొడుతున్నారు.వ్యవసాయ భూములను కొనుగోలు చేస్తూ ప్లాట్స్‌గా మార్చడానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు తాత్కా లిక అనుమతి పొంది, అనుమతికి మించి నాలుగింతల మట్టిని చెరువుల్లో నుంచి తరలిస్తున్నారు. అలాగే సిసి రోడ్లకు సైడ్ లకు నాణ్యమైన మొరం పోయాల్సిన గుత్తేదారులు చెరువు మట్టి పోస్తున్నారు.ఇందుకు నిదర్శనమే కొండంపేట చెరువులో అర్ధరాత్రి ట్రాక్టర్ల ద్వారా తరలించి కాటారం మండ లంలోని రేగులగుడెం గ్రామపరిధిలోని బూడిదపల్లి రోడ్డుకు తరలించారు. పొలాల్లో భూసారాన్ని పెంచేందుకు చెరువుల్లోని పూడికతీత మట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వరంగా మారుతుంది.చెరువుల్లో జేసిబిలతో 3 నుంచి 4 పిట్ల వరకు గుంతలు చేపట్టడంతో భవిష్యత్ లో మత్స్యకారులు, పశువులు ప్రమాదాలకు గురైయ్యే అవకాశం ఉంది. గతంలో ఇలాంటి గుంతలు చేయ డం ద్వారా పశు వులు,మనుషులు గుంతల్లో పడి చనిపోయిన సంఘటనలు న్నాయి. అక్రమ మట్టి తవ్వకాలు అదుపు చేయాల్సిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువుల్లో అక్రమ మట్టి దందా నడుస్తుందని అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదని,సమాచారం ఇస్తే కొందరు అధికారులే అక్ర మార్కులు సమాచారం ఇస్తున్నట్లుగా పలువురు వాపోతున్నారు.

కార్పొరేట్ సెలూన్ వెంటనే రద్దు చేయాలి

నాయిబ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయగిరి సమ్మయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న కార్పొరేట్ సెలూన్ వెంటనే రద్దు చేయాలనీ తెలంగాణ నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగిరి సమ్మయ్య నాయి డిమాండ్ చేశారు. శనివారం కొయ్యూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన మాట్లాడారు గ్రామీణ ప్రాంతాల్లో నాయి బ్రాహ్మణ కులవ త్తిపై కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారని తమ కులవ త్తి మానవ జీవితంలోమనిషి పుట్టిన రోజు నుండీ మొదలుపెడితే మరణించిన తర్వాత కూడా కార్యక్రమాలు చేసేది తామేనన్నారు. పేద కు టుంబాల మీద భూపాలపల్లి జిల్లా మంజూరు నగర్ లో కార్పొరేట్ సెలూన్ ప్రభుత్వ స్పందించి వెంటనే రద్దు చేయాలని కోరారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాటికి 8వ రోజుకు నిరాహార దీక్షకు మాకు మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు కుల సంఘాల వివిధ పార్టీల నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్విమ్మింగ్‌పూల్‌ని సందర్శించిన ఇన్‌చార్జ్ జీఎం



నవతెలంగాణ -కోల్‌బెల్ట్ :

భూపాలపల్లి ఏరియా అంబేద్కర్ స్టేడియంలోని సింగరేణి స్విమ్మింగ్ పూల్ ని శనివారం ఇన్చార్జ్ ఏరియా జీఎం వెంకట్రాంరెడ్డి సందర్శించారు. వేసవికాలం సెలవుల దృష్ట్యా ఎక్కువమంది విద్యార్థులు వచ్చే అవకాశం ఉన్నందునస్విమ్మింగ్ పూల్ లోని సౌకర్యాల గురించి తెలుసుకోవడానికి స్విమ్మింగ్ పూల్ ని సందర్శించడం జరిగింది. వారి వెంట పర్సనల్ మేనేజర్ కె . మారుతి , సీనియర్ పర్సనల్ ఆఫీసర్ పి. శ్రావణ్ , స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ , సేవా కోఆర్డినేటర్ ప్రవీణ్, స్విమ్మింగ్ కోచ్ లు బి. తిరుపతి ,పాక శ్రీనివాస్ ఉన్నారు.

ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే జీఎస్ఆర్



నవతెలంగాణ-గణపురం

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సహకార సంఘంలో అంతర్జాతీయ సహకార సంవత్సరం- 2025 ను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము లో సమావేశమయ్యారు. ఈ సందర్భేగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ మాట్లాడుతూ... సహకార సంఘాల యొక్క ప్రాముఖ్యత విశిష్టతను తెలుపుతూ గ్రామీణ ప్రజలందరికీ సహకార సంఘాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలం దరూ వినియోగించుకోవాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు సహకార సంఘాలను మరింతగా బలోపేతం చేయుటకు ప్రజలందరికీ మరిన్ని సేవలు అందించుటకు రకరకాల స్కీములు ప్రవేశ పెట్టడం జరిగినదని అన్నారు. గణపురం సంఘంలో నూతనంగా ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ప్రజలకు 27 రకాల ఆన్లైన్ సేవలు అందుబాటులోకి రావడం జరిగిందన్నారు. మండలంలోని మత్స్య పారిశ్రా మిక సహకార సంఘ సభ్యులు హాజరై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎంఎంకెఎస్ఎస్ వై పథకం విశిష్టతను సదు పాయాలను మత్స్య పారిశ్రామిక సహకార సభ్యులకు తెలిపారు. ఈ పథకం కింద కొంతమంది సభ్యత్వం కూడా నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా సహకార అధికారి మాలోతు వాళ్య నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్ర భుత్వం ప్రవేశపెట్టినటువంటి ప్రణాళిక ప్రకారం డిసెంబర్ 2025 వరకు అన్ని రకాల సహకార సంఘాలు సంస్థలు పాక్స్, మత్స్య, చేనేత, పాడి, స్వయం సహాయక మహిళా సంఘాలు, ప్రతినెల ఒక కార్యక్రమం నిర్వహించ బడుతుందని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ పాలకవర్గ సభ్యులు తాసిల్దార్ సత్యనారా యణ స్వామి, ఎంపీడీవో భాస్కర్, ఎఓ ఐలయ్య. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ డైరెక్టర్ శ్రీనివాస్. నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు..



రేగొండ : ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం గోరుకొత్తపల్లి మండలంలోని రామగుండం పల్లి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభిం చారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ.5 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు, అర్హులైన ప్రతి ఒక్కరూ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న రెండు మూడు రోజుల్లో నియోజ కవర్గంలోని 3500 మంది లబ్ధిదారుల ఎంపిక పూర్తవుతుందని ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే తెలిపారు. గత పది సంవత్సరాల నుంచి నిరుపేదలకు గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వకుండా మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ నాయ కులు విజన్‌రావు, పున్నం రవి, సుదన బోయిన ఓం ప్రకాష్, పోనుగోటి వీరబ్రహ్మం ట కిరణ్ పటేల్, పత్తి తిరుపతి, లెంకలపల్లి రవి, నడిపెల్లి వెంకట్రావు, అమ్ముల సదయ్య, వావిలాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రఘునాధపల్లి భూముల లొసుగులను తేల్చాలి : బిల్ట్ కార్మికులు



నవతెలంగాణ-మంగపేట

బిల్ట్ కార్మికుల శ్రమతో జనగామ జిల్లా రఘు నాధపల్లిలో కొనుగోలు చేసిన 64 ఎకరాల భూమికి సంబంధించిన లొసుగులను వెంటనే జెఏసి నాయకులు తేల్చాలని బిల్ట్ కార్మికులు గుల్లగట్టు విజయరావు కాట ఆనందరావు బలిజ మొగిలిలు డిమాండ్ చేశారు. శనివారం వారు మండలంలోని కమలాపురం గ్రామంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. బిల్ట్ కర్మాగారం నడుస్తున్న క్రమంలో కార్మికులుగా మేము పడిన కష్టానికి ప్రతిఫలంగా కోట్ల రూపాయల లాభాలు వచ్చాయని అన్నారు. ఆ నిధులతో బిల్ట్ యాజమాన్యం రఘునాధపల్లిలో సుమారు 64 ఎకరాల భూమిని కొనుగోలు చేసిందని కాగా ఆ భూమిని కార్మికులకు తెలియ కుండా కర్మాగారం మూత పడిన అనంతరం జేఏసీ నాయకులతో కుమ్మక్కై యాజమాన్యం అమ్ముకున్నా రని ఆరోపించారు. భూములను అమ్ముకుంటున్న సమయంలో కార్మికులకు రావాల్సిన వేతనాలు, గ్రా చ్యుటీని పీఎఫ్‌ను ఇవ్వకుండా ఉండేందుకు యా జమాన్యంతో కలిసి మోసం చేసిన జేఏసీ నాయకు లలోని 12 మంది ఒక్కో ప్లాట్ ను తీసుకున్నారని ఆరోపించారు. జేఏసీ నాయకులు యాజమాన్యంతో కలిసి కార్మికులను దగా చేసి కార్మికుల కుటుం బాలను రోడ్డున వేశారని ఆరోపించారు. కార్మికులు అమాయకులని వారికేమి తెలియదనే సాకుతో కా ర్మికశాఖను సైతం మోసం చేసి కార్మికులకు తెలియ కుండా లేబర్ కోర్టులోని కేసులను కార్మిక శాఖ అధి కారులతో కలిసి విరమించుకున్నారని ఆరోపిం చారు. గత కొంత కాలంగా పోరా టం చేస్తూ కార్మి కశాఖ అధికారులను కలిసి వివరణ కోరగా జేఏసీ నాయకులు బిల్ట్ డీజీఎం కేశవరెడ్డి కార్మిక శాఖ అధికారిణి సునితతో కలిసి ఎవ్వరికి తెలియకుండా కోర్టులో కేసులను విరమించుకున్నారని తీర్పు కాపీ లను కూడా కనపడకుండా దాచి పెట్టిన సంగతి కార్మిక శాఖ అధికారులు వివరించారని తెలిపారు. కార్మిక నాయకులు కార్మికులను మోసం చేసిన సం గతి తెలుసుకున్న ప్రముఖ కాంట్రాక్టర్ గరికపాటి మోహన్ రావు ఇటీవల కార్మికులకు ఇచ్చిన 12 ప్లాట్లను కూడా రద్దు చేసి ఇతరులకు అమ్ముకున్నా రని తెలిసిందని అన్నారు. జేఏసీ నాయకులు యా జమాన్యం రఘునాధపల్లిలోని 64 ఎకరాల భూ మిని ఎవరికి ఎందుకు విక్రయించారనే విషయాన్ని గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికులకు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జేఏసీ నాయకులు, బిల్ట్ యాజమాన్యం కేశవరెడ్డి, జేసీఎల్ సునీత పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.

ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరావే దినోత్సవ వేడు కలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ జెండా ఆవిష్కరించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర నాయకుడు ఆర్పి గణేష్ రాజ్ పురో హిత్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు నినాదంతో 29 మార్చి 1982 తెలుగుదేశం పార్టీ తెలంగాణ గడ్డపై హైదరాబాదు నడిబొడ్డున ఎన్టీఆర్ స్థాపించారన్నారు. చైతన్య రథం పై సుడి గాలి పర్యటన చేసి తొమ్మిది నెలల్లో అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అన్నారు. తెలుగుదేశం పార్టీ సంస్కరణల వల్లే తెలంగాణలో స్వేఛ్ఛస్వతం త్రాలు పటేల్ పట్వారి వ్యవస్థ నిర్మూలన తెలంగాణ లో బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ మండలిక వ్యవస్థ ద్వారా ప్రజల వద్ద పాలన స్థానిక సంస్థలు ఎన్నికలు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీల సంక్షేమనానికి ఎన్నో వినూత్న పథకాలు ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు మ హిళా సాధికారతకు కృషి మహిళా ప్రతీకంగా రిజ ర్వేషన్ కల్పించారన్నారు. డ్వాక్రా గ్రూపులు సం ఘాలు సాయం సహక కేంద్రాలను ఏర్పాటు చేశా డన్నారు.

మహదేవపూర్ :

భారతదేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీ ఆవి ర్భావం ఒక సంచలనం అని ఆపార్టీ పెద్దపెల్లి పార్ల మెంట్ ఉపాధ్యక్షులు మంథని బాధ్యులు అందె భా స్కరాచారి అన్నారు. మంథని నియోజకవర్గ కేం ద్రంలో మంథని మండలం పార్టీ అధ్యక్షుడు మాది రివేణ ఓదెలు అధ్యక్షతన శనివారం ఘనంగా టీడీపీ ఆవిర్భావ సంబరాలు జరుపుకున్నారు. తెలుగు యువత అధ్యక్షుడు బుడుగు మహేష్, కమాన్ పూర్, మంథని-ముత్తారం, మలహర్, కాటారం, మహాదేవపూర్, మహముత్తారం, పలిమెల మండలాలు అధ్యక్షులు కంటిపూడి రామకృష్ణ, ఎండీ రాజమహ్మద్, నారాయణ, మల్లారెడ్డి, సుశీల, ముక్తీశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

మంగపేట : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిరావే దినోత్సవ వేడుకలు శనివారం ఆ పార్టీ సీనియర్ నాయకుడు కొడాలి రఘు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం మండల కేంద్రం చేరుకున్న పార్టీ శ్రేణులు గంపోని గూడెం క్రాసు వద్ద ఆ పార్టీ జెండాను ఎగురవేసి వేశారు. అనంతరం మండలంలోని కమలాపురం రాజుపేట గ్రామాలకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన టిడిపి జెండాలను ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు పోతుమర్తి రమేష్, జాగర్లమూడి నాగేశ్వరరావు మన్యం నాగేశ్వరరావు, మహబూబ్ ఖాన్ అనంతుల శ్రీను, బొల్లి రాములు, భోగినేని శ్రీను అనంత రామయ్య, ధూళిపాల రవి, ఏ వెంకటేశ్వరరావు భాస్కర్ రెడ్డి, చిట్టిబాబు పాల్గొన్నారు.

చిట్యాల :

పేదల సంక్షేమం అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీకి కృషి చేసిందని భూపాలపల్లి అడహక్ కమిటీ సభ్యులు కోడేల భద్రయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలుగుదేశం 43 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా పార్టీ ఆవిర్భావ వేడుకలను దూడపాక సాంబయ్య ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగాఉమ్మడి వరంగల్ జిల్లా రైతులకు నాగునీటి అందించే లక్ష్యం తో దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించిందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వాలు ప్రజల కు ఇచ్చిన హామీ లను విస్మరించాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం పునర్ ఆలోచించి రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు బంధును పూర్తి చేయాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. గుమ్మడి శంకరా వు, సామల సాంబయ్య రాజు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : టిడిపి తోనే తిరిగి తెలంగాణ ప్రజలు చైతన్యం సాధ్యం అవుతుందని, అభివ ృద్ధి కూడా టిడిపి తోనే సాధ్యమని ఎంటీపీ కమిటీ మాజీ కార్యనిర్వాహన కార్యదర్శి నర్రా శివప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ, వేడు కలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని బస్టాండ్ చౌరస్తాలో దివంగత మాజీ ముఖ్య మంత్రి తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్ టీ రామారావు చిత్రపటం వద్ద, సీనియర్ నా యకులు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యద ర్శి, మాజీ జెడ్పిటిసి సురవరపు వెంకటరామయ్య జెండా ఆవిష్కరించగా నర్రా శివప్రసాద్ మాట్లా డారు. మండల అధ్యక్షుడు జంపాల సత్యం నా యకు లు పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు, దయానందం, కిషోర్, జోగా దేవా, మల్లికార్జున్ రావు, నాసర్, నర్రా సత్య నారాయణ, పర్వతనేని పూర్ణ, మురళి, మల్లేశ్వర రావు, తుమ్మల సుబ్రహ్మణ్యం, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ శుభాకాంక్షలు : మంత్రి శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మహదేవపూర్

ముస్లింలు, ప్రజలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని జామా మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ సేన మండల అధ్యక్షులుగా తిరపతి



నవతెలంగాణ-చిట్యాల

కెటిఆర్ సేన మండల అధ్యక్షులుగా మురహరి తిరుపతిని నియామకం చేసినట్లు కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి, నియోజకవర్గ అధ్య క్షులు పిన్నింటి మణిదీప్ రావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో నియా మక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్య క్షులు మెంగాని మనోహర్ అదేశాలమేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చి ట్యాల మండల కేటీఆర్ సేన మండల అధ్యక్షులుగా మురహరి తిరుపతి (ట్రిమ్స్) ను నియమించినట్టు తెలిపారు. వారికి నియమకపత్రాన్ని బీఆర్ఎస్ చిట్యాల మండల అధ్యక్షులు అల్లం రవీందర్‌తో కలిసి మండల కేంద్రంలో అందించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మాజీ జడ్పీటీసి గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఏరుకొండ రాజేందర్, పెరుమాండ్ల రవీందర్, దూదిపాల తిరుపతి రెడ్డి, ఆరె పల్లి సమ్మయ్య, యూత్ నాయకులు గుండు నగేష్ తదితరులు. పాల్గొన్నారు.

తెలంగాణ సర్వోదయ మండలి నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో తెలంగాణ సర్వోదయ మండలి రెండవ మహసభలు శనివారం రాష్ట్ర కోషాధికారి చుండూరి గోపాల్‌రావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై గిరిప్రసాద్ హాజరై జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా తడక శ్రీధర్ గౌడ్, ప్రధాన కార్యద ర్శిగా ఉడుత రవీందర్, అధికార ప్రతినిధిగా కాంతల సమ్మిరెడ్డి, కోశాధికారి. ఎండి అన్వర్ పాషా, ఉపాధ్యక్షులుగా గౌతం, కార్యదర్శిగా పోశాల రాజు. భూ పాలపల్లి యువజన, అధ్యక్షునిగా పరకాల రవి వర్మ, ఉపాధ్యక్షులుగా సత్యం. శివశంకర్‌లను ఎన్నుకున్నారు.

చలివేంద్రం ఏర్పాటు గొప్ప విషయం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాట్రేవుల ఐలయ్య ఆహ్వానం మేరకు శనివారం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర స త్యనారాయణరావు పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సీనియర్ పాత్రికేయులు కీర్తిశేషులు మాసు రాజయ్య, కోత్తూరు రాంరెడ్డి స్మారకార్థం చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు కేవలం వార్త లకే పరిమితం కాకుండా సామాజిక కార్యక్రమంలో పాలు పంచుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు వంశీ కృష? రెడ్డి కిష్టయ్య బుర్ర లక్ష్మణ్‌గౌడ్, పులి తిరుపతిరెడ్డి, మూలశంకర్‌గౌడ్, అల్ల కొండ కుమార్, శ్రీనివాస్‌గౌడ్, ప్రెస్ మిత్రులు చింతల రమేష్, రామచంద్ర మూర్తి, రవితేజ, రమేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో ఇద్దరి అరెస్ట్

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

కాటారం మండలానికి చెందిన బాలికను వేధింపులకు గురిచేసిన ఘటనలో ఇద్దరిపై పోక్సో కేసు నమోదు చేసి శుక్రవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై-2 శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కార్తీక్, మరో మైనర్ బాలుడు పాఠశాలకు వెళ్లే దారిలో మైనర్ బాలికను అడ్డగించి వేధిం చడంతో పాటు బెదిరించసాగారు. దీంతో సదరు బాలిక కుటుంబ సభ్యులకు తెలపడంతో తల్లి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఇరువురిపై పోక్సో కేసు నమోదు చేసి కార్తీక్‌ను రిమాండ్ కు, మైనర్ బాలుడిని జువైనల్ హెూంకు తరలించినట్లు ఎస్సై-2 శ్రీనివాస్ తెలిపారు.

కలెక్టర్ పై ఫిర్యాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

కౌలు రైతు ఆత్మహత్య ఎక్స్‌గ్రేషియా చెక్కుల పంపిణీలో జరిగిన అవకతవ కలపై వివరాలు అడిగితే కలెక్టర్ రాహుల్ శర్మ తమ పట్ల దురుసుగా ప్రవర్తిం చారని ఆరోపిస్తూ కాటారం మండల కేంద్రానికి చెందిన రామిళ్ల రాజబాబు శు క్రవారం ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. రాజబాబు తండ్రి రామిళ్ల మల్లయ్య కౌలు రైతు కాగా కొంత కాలం క్రితం ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ప్రభుత్వం విడుదల చేసిన ఎక్స్ షియా మంజూరు జాబితాలో మల్లయ్య పేరు ఉండగా జిల్లా అధికారులు వెల్లడించిన జాబితాలో మాత్రం మల్లయ్య పేరు తోపాటు మరికొంతమంది రైతుల పేర్లు లేవని రాజబాబు తెలిపారు. దీంతో గత వారం జరిగిన ప్రజావాణిలో ఎక్స్‌గ్రేషియా జాబితాలో అవకతవకలపై కలెక్టర్‌ను అ డగగా సరైన సమాధానం చెప్పకుండా తమ పట్ల దురుసు ప్రవర్తించి అసహనం వ్యక్తం చేసినట్లుగా రాజబాబు పేర్కొన్నారు. ఈ విషయాలను ఎస్సీ కమిషన్ డైరెక్టర్ ద ష్టికి తీసుకెళ్లడంతో పాటు కలెక్టర్ వ్యవహార శైలిపై విచారణ జరపాలని, ఎక్స్ షియా అందేలా న్యాయం చేయాలని కోరినట్లు రాజబాబు తెలిపారు. దీంతో స్పందించిన డైరెక్టర్ కలెక్టర్‌కు నోటీస్ జారీ చేసినట్లు వివరించారు.

ఘనంగా ముత్యాల పోచమ్మ తల్లి బోనాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఒకరోజు ముందస్తుగా మండలంలోని నాచారం గ్రామంలో ముత్యాలమ్మ (పోలేరమ్మ) తల్లి బోనాలు శుక్రవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.అమ్మవారు కోరిన కోర్కెలు తీర్చేదని ప్రజల ప్రగాఢ నమ్మకం. తల్లికి సందర్శకులు మొక్కులు చెల్లించేందుకు మహిళలు నియ మనిష్టలతో బోనాలు సమర్పించారు. సందర్శకులకు ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేశారు.శివసత్తిల నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో అత్యధిక సందర్శకులు హాజరయ్యారు.

నవోదయ ప్రవేశ పరీక్షలో శ్రేయస్ ప్రతిభ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బొట్ల శ్రేయస్(బిట్టు) జేఎన్‌వీఎస్‌టీ(జవహర్ నవోదయ విద్యాలయ సమితి టెస్టు) 2025 6వ తరగతి ప్రవేశపరీక్షలో అదుతే ప్రతిభ కనబరిచాడు. తన ప్రతిభ ఆధారంగా 6వ తరగతి లో ప్రవేశానికి ఎంపికయ్యాడు. గాంధీనగర్ గ్రామా నికి చెందిన బొట్ల సురేష్ సుజిత దంపతుల చిన్న కుమారుడ్కైన శ్రేయస్ భూపాలపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలలో ప్రస్తుతం 5వ తరగతి చదువు తున్నాడు. కాగా, నవోదయ విద్యాల యానికి ఎంపికైన చిన్నారి శ్రేయస్‌ను పాఠశాల యాజమాన్యంతో పాటు కుటుంబ సభ్యులు, స్థానికులు, బంధు మిత్రులు అభినందించారు. ప్రతిష్టాత్మకంగా భావిం చే నవోదయ విద్యాల యానికి శ్రేయస్ ఎంపికవడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డ్రగ్స్ కంట్రోల్ అధికారినంటూ..

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని మేడారంలో ఓ వ్యక్తి డ్రగ్స్ కంట్రోలర్ నంటూ ఆర్ఎంపి వద్ద డబ్బులు వసూలు చేసిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లాలో డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న "మురళి" అనే వ్యక్తి మేడారం వన దేవతల దర్శనానికి వచ్చాడు. ఆర్ఎంపి వైద్యుని పక్కపంటే రూమ్ కిరాయి తీసు కుని ఉన్నాడు. ఆర్ఎంపి వైద్యం చూసి, "నేను డ్రగ్స్ కంట్రోలర్ ను నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారు. మందులు ఇస్తున్నారు అని ఆర్ఎంపిని బెదిరిం చాడు". దీంతో సదరు ఆర్.ఎం.పి వైద్యుడు అతనికి ఒక ఒప్పందం కుదుర్చుకొని 20000 రూపాయలు ఫోన్ పే ద్వారా పంపించాడు. అది కాస్త ఆ నోట ఈ నోట వార్త దావణంలో వ్యాప్తి చెందింది. ఇది ఇలా ఉండగా ఇద్దరు కేటుగాళ్లు డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే మురళి ని నువ్వు ఎలా బెదిరిస్తావు? నీది ఎక్కడ నువ్వు డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయంలో ఒక ఉద్యోగివి నీకు బెదిరించి డబ్బులు తీసుకునే హక్కు ఎవరిచ్చింద్రు, నీ నౌకరీ ఓడిపోతుంది అంటూ బెదిరిం చారు. ఆ డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయంలో విధులు నిర్వర్తించే ఉద్యోగి వారికి కూ డా పైసలు ఇచ్చినట్లు సమాచారం. ఆర్ఎంపీ వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేసిన డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయం ఉద్యోగిని, ఆ ఉద్యోగి దగ్గర డబ్బులు తీసు కున్న ఇద్దరికీ కేటుగాళ్లపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎంపీపీఎస్‌లో ముందస్తు ఉగాది సంబరాలు

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని స్థానిక ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉగాది పర్వదినం సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను, తెలుగు నూతన సంవత్సరం గురించి దాని విశిష్టతను గురించి వివరించారు. ఋతువుల గురించి విద్యా ర్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు వెంకట రమణారెడ్డి, ఉపా ధ్యాయులు లలితాదేవి, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీస్ కమిషనర్‌ను కలిసిన లక్ష్మణ్ కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌ను శనివారం ఖిలా వరంగల్ మట్టికోట తలుపుల ప్రాంతానికి చెందిన దుగ్గిరాల లక్ష్మణ్ కుటుంబ సభ్యులు కలిశారు. ఈనెల 21న (గురువారం) రాత్రి తమ 450గొర్రెలు సజీవ దహనం అయిన విషయాన్ని సీపీ దృష్టికి తీసుకెళ్లారు. గొర్రెలు మేకలు పెంపకం ద్వారానే జీవనోపాధి పొందుతున్న తమ కుటుంబం ఇప్పుడు అవి లేకపోవడంతో రోడ్డుపై పడ్డామని, ప్రభుత్వం నుంచి తమకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గొర్రెల సజీవ దహనంపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.



పెద్దమ్మ జాతర పనులను ఏసీపీ పరిశీలన

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఉగాది పండుగ సందర్భంగా తూర్పుకోట పెద్దమ్మ గుడి వద్ద జరుగుతున్న జాతర ఏర్పాట్లను స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నంతో కలిసి శనివారం వరంగల్ ఏసిపి నందిరాంనాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎడ్ల బండ్ల వాహనాలు గుడి చుట్టూ తిరుగు ప్రదేశం, బయటకు వెళ్లేందుకు వేరువేరు దారులు ఉండేలా చూడాలని, అందుకు అనుగుణంగా బారికేట్స్ కట్టించాలని స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్‌కు సూచించారు. వాహనాల పార్కింగ్ పక్కనే ఉన్న సాహితీ స్కూల్‌లో ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బోయిని దూడయ్య నాయకులు సంగారబోయిన చందర్, బెడద వీరన్న, శ్రీనివాస్, రాజమల్లు, కుమార్, కర్ణాకర్, కిరణ్, ప్రసాద్, ప్రతాప్, రఘు, ఐలయ్య, సాంబయ్య, కుమారస్వామి, శ్యామ్, రాజు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు గడువు పెంచాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాస పథకానికి ఏప్రిల్ 5న చివరి గడువు ఉండగా మరో 15 రోజులు పొడిగించాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాస పథకానికి యువతీ యువకులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించడంతో దరఖాస్తుదారులు కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులకు మీసేవ కేంద్రాలలో ఆలస్యం అవుతున్న దృష్ట్యా ప్రభుత్వం మరో పదిహేను రోజులు గడువును పొడిగించాలని ఆయన కోరారు.



బేటి బచావో బేటి పడావో జిల్లాస్థాయి సమీక్ష సమావేశం

నవతెలంగాణ-వరంగల్

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం బేటి బచావో బేటి పడావో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేటి బచావో బేటి పడావో 2025-2026 యాక్షన్‌ప్లాన్‌ను జిల్లా సంక్షేమ అధికారి రాజమణి లైన్ డిపార్ట్మెంట్స్, కమిటీ సభ్యులకు వివరించారు. ఈ యాక్షన్ ప్లాన్‌లో ఏదైనా సలహాలు సూచనలు ఉంటే ఇవ్వమని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, డిఆర్‌డిఓ కౌసల్యదేవి, డీఎంఅండ్‌హెచ్‌ఓ సాంబశివరావు, జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ ఫ్లోరెన్స్ ,జిల్లా పరిధి లీగల్ సర్వీసెస్ అథారిటీ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ రజిని, పీడీఏపీడీ మెప్మా రేణుక పాల్గొన్నారు.



అంగడి వేలం పాటలు నాలుగోసారి వాయిదా

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి మంగళవారం నిర్వహించే వారాంతపు సంత వేలం పాటలు నాలుగోసారి వాయిదా పడ్డాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభించకపోవడంతో దుబారా ప్రకటించారు. పశువుల, మేకల రహదారికి రావుల హరీష్‌రెడ్డి రూ.15లక్షలు, తైబజారు రూ.1.80 లక్షలకు పాట పాడారు. ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధర రానందున వేలం పాటలను దుబారాగా ప్రకటించి వాయిదా వేస్తున్నట్లు ఎంపీఓ దయాకర్ తెలిపారు. వేలం పాటల తేదీలను మరోసారి ప్రకటిస్తామని కార్యదర్శి సదానంద ఓ ప్రకటనలో తెలిపారు. వేలంపాటలను డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్‌కుమార్ పరిశీలించారు.

వెంకటాపురంలో పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని వెంకటాపురం గ్రామం గంగాదేవితండా ఎస్టీ కాలనీలో శనివారం పౌరహక్కుల దినోత్సవం గ్రామసభ పంచాయతీ సెక్రటరీ కోట శిరీష అధ్యక్షత నిర్వహించారు. డిప్యూటీ తహసిల్దార్ పల్లకొండ రవి హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నజ్మా, ఏఈఓ అరున్‌కుమార్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, సీసీ యాకాంబ్రం, అంగన్వాడీ టీచర్ భాలీ, ఉమాదేవి, సినియర్ అసిస్టెంట్ రాజేష్, ఎంఆర్పీస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న రాష్ట్ర నాయకులు గడ్డం రమేశ్, సిఏ రజిత, ప్రజలు పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ తల్లిగుడి ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్‌పురం గ్రామంలో కట్టమైసమ్మ తల్లిగుడిని నిర్మించిన తాజా మాజీ సర్పంచ్ పిడుగు రేణుక సాయిలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తోపుచర్ల గోపాల్ రావు,కారింగుల నరసయ్య,గోదారి శ్రీనివాస్, గోపరాజు సారయ్య,గోదారి కనకయ్య, కారింగుల కిషన్, పిడుగు కుమార్,బండి కుమార్, బండి ఐలయ్య, గోదారి ఉప్పల్ నారి, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

-రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనం దొంతి

-పార్టీకి చేసిన త్యాగాన్ని హైకమాండ్ గుర్తించాలి

-యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్

నవతెలంగాణ-ఖానాపూర్



రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు, రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ కోరారు. నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచ్‌గా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్‌గా డిసిసిబి చైర్మన్‌గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పని చేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబంధత క్రమశిక్షణ కమిట్మెంట్‌కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. 2014నుండి 2018వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిదర్శనం సీనియార్టీ సమర్థత అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ను కోరారు. పార్టీని వీడకుండా బీఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నాటి త్యాగాన్ని గుర్తించి మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, ఎన్ఎస్‌యూఐ ఖానాపూర్ మండల్ వైస్ ప్రెసిడెంట్ నగరబోయిన మహేష్, బుధరావుపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోలుకల మురళి, నాగరాజు ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హైస్కూల్లో ఎక్జిబిట్స్ ప్రదర్శితం

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ మహ నగర పాలక సంస్థ 40వ డివిజన్ అండర్ రైల్వే గేట్ ప్రాంతం కరీమాబాదులో గల న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్, ఓపెన్ హౌస్,140 ఎక్జిబిట్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని రవి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్ అధ్యక్షతన ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత ప్రారంభోపన్యాసం చేస్తూ ఓపెన్‌హౌస్ కార్యక్రమం అనేది విద్యార్థుల మూర్తి మత్వ వికాసం అని ఒక తెరిచిన పుస్తకంలా ప్రతి విషయాన్ని కూలంకషంగా తెలుసుకోవడానికి ఆటపాటలతో సరదాగా విద్యార్జన జరుగుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాం హాజరై సైన్స్ ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. వడుప్సా జిల్లా సెక్రటరీ బిల్లా రవి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే అన్ని విషయాలలో ముందుండాలని అన్నారు. జిల్లా కోశాధికారి జ్ఞానేశ్వర్‌సింగ్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చదువుల ద్వారానే సాధ్యమవుతాయన్నారు. గిజుబాయ్ వ్యవస్థాపకులు మహేందర్ మాట్లాడుతూ ఒక ప్రత్యేకమైన అంశా న్ని వివిధ భాగాలుగా అర్థవంతంగా నేర్చుకోవడానికి గిజుబాయి సహకరిస్తుందని అన్నారు. కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ సుమారుగా 140ఎగ్జిబిట్స్ ప్రదర్శితం అయ్యాయని అన్నారు. వేర్వేరు విషయాలలో ప్రదర్శనలు నిర్వహించా మన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్‌లో నగరానికి చోటుదక్కడం హర్షణీయం

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ ఫేజ్-2లో నగరానికి చోటు దక్కడం హర్షణీయమనినగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వ డబ్ల్యుఆర్ఐ ప్రతినిధులతో బల్దియా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని నిర్వహించిన ప్రజెంటేషన్‌ను వీక్షించి సమర్థవంతంగా నిర్వహించేందుకు మార్పులు సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గతంలో నర్సింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ ఫేజ్-1లో భాగంగా బల్దియా చక్కటి ప్రతిభను కనబరచి పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందని,ఆ ప్రతిభను పరిగణలోకి తీసుకొని ఫేజ్-2 లో దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 9 నగరాల్లో జీ డబ్ల్యుఎంసీ మరో మారు ఎంపిక కావడం గర్వకారణం అని అన్నారు. ఫేజ్-2లో భాగంగా నగరంలో చేపట్టాల్సిన పనులను డబ్ల్యుఆర్ఐ ప్రతినిధులు దృశ్య మాధ్యమం ద్వారా ప్రదర్శిస్తూ ఏర్పాటు చేయాల్సిన మోడల్ పార్కులను వివరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నగర పరిధిలో నియోజక వర్గానికి ఒక మోడల్ పార్క్ ఏర్పాటు చేసే విధం గా ఉండా లని పలు మార్పులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈలు శ్రీనివాస్, సంతోష్‌బాబు, డిఈ కార్తీక్‌రెడ్డి, ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

'రాజీవ్ యువ వికాస్'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని యువతి, యువకులు, ఉపయోగించుకోవాలని కోరారు. వచ్చే నెల 5వ వరకు అందరూ తమ తమ గ్రామాల్లో ప్రాంతాల్లో ఉన్న మీసేవ సెంటర్లో ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని, మీకు కావాల్సిన పథకాన్ని ఎంచుకొని అప్లికేషన్ రూపంలో పెట్టుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారంటీలు ఇస్తామని ఎలాగైతే మాటిచ్చిందో, నెరవేర్చి దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అయినవోలు దేవస్థాన డైరెక్టర్ దారం పూర్ణచందర్,మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్,యూత్ నాయకులు కొమ్ము రమేష్, సాయి కృష్ణ, మహిళా మైనార్టీ నాయకురాలు సుల్తానా, ఎస్సీ సెల్ మండల నాయకులు బోట్ల కనకరాజు,బోట్ల వెంకన్న,బూత్ కన్వీనర్ పోకల శంకర్, దౌలత్ నగర్ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, సీనియర్ నాయకులు ఐలయ్య,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



విద్య సంస్థల్లో ముందస్తు అడ్మిషన్లను ఆపాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో, ఇంటర్మీడియట్ కళాశాలలో 2025 -26 విద్యా సంవత్సరానికి ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ అన్నారు. శనివారం శివనగర్ తమ్మెర భవన్‌లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సాగర్ అధ్యక్షతన నిర్వహించగా శరత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కొన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పూర్తయినట్టు యాజమాన్యాలు చెప్పడం బాధాకరమన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు రంగురంగు బ్రోచర్లతో ప్రచారం చేస్తూ వారి పాఠశాలలో చేరాలంటూ పీఆర్వోలు ప్రచారం నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. తమ పాఠశాల/కళాశాలలో ముందస్తు అడ్మిషన్లు చేస్తే ఫీజులలో రాయితీ కల్పిస్తామంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మాయమాటలతో బురిడీ కొట్టిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ హరీష్ నాయకులు శరత్, శివ, తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్‌రావు ఆ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి పండుగ వాతావరణంలో ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి 43ఏళ్ల గడుస్తున్నాయని, పేద ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు, రైతులకు, కార్మికులకు సంక్షేమ పథకాలు ప్రారంభించడంలో టీడీపీ మొదట ప్రారంభించిందని, ఎన్టీఆర్ ఆశయాలను నారా చంద్రబాబునాయుడు అవలంబిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కలమాల మహేందర్, జవ్వాజి నరేందర్, గాజుల నరేందర్, రాము, వినయ్, వెంకటేష్, రాజేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు

ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

నవతెలంగాణ-వరంగల్



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉగాది పర్వదినం సందర్భంగా తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీక్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సరానికి హృదయ పూర్వక స్వాగతం పలుకుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు, దేశ విదేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన తెలుగు వారందరికీ ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెప్పారు. చంద్రమాన పంచాగం ప్రకారం మొదటినెల చైత్రశుద్ధ పాడ్యమి నాడు వసంత రుతువు ప్రారంభాన ఉగాది పర్వదినాన్ని జరుపుకుంటామని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రోజున షడ్రుచులు పులుపు,చేదు,తీపి,కారం, ఉప్పు,ఒగరుతో కూడిన పచ్చడిని సేవిస్తూ ఆస్వాదించి ఆనందిస్తామన్నారు.

పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మహాదేవపూర్

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాదేవపూర్ యొక్క సర్వ సభ్య సమావేశము సంఘ అధ్యక్షులు సల్ల తిరుపతయ్య గారి అధ్యక్షతన శనివారం సంఘం కార్యాలయ ఆవరణ యందు నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో సంఘం కార్యవర్గ సభ్యులు సంఘ సభ్యులు రైతులు పాల్గొన్నారు. సంఘ అధ్యక్షులు సభలో సంఘం గత సంవత్సరం సాధించిన అభివృద్ధి, కొత్తగా చేయబోవు అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలిపారు. సంఘం కార్య వర్గ సభ్యులు, సంఘం సభ్యులు చర్చించి సంఘం ఆధ్వర్యంలో కొత్తగ ఎల్పిజి గ్యాస్, సూపర్ మార్కెట్, ఇఫ్‌కో డీలర్ షిప్, ఎఫ్ పిఓ జెనటిక్ మందులషాపు ఏర్పాటు చేసేందుకు చర్చించి తీర్మానించారు. ఈ సమావేశంలో సంఘం కార్యవర్గ సభ్యులు దాసరి సమ్మయ్య తోట సుధాకర్ చీర్ల తిరుపతిరెడ్డి, పంతంగి సుమన్, లింగంపెల్లి మాధవరావు, కలుగురి సమ్మక్క, పీర్ల శ్రీనివాస్, వడ్లకొండ సమ్మయ్య, జిల్లా సహకార శాఖ నుండి ఎల్లయ్య జూనియర్ ఇన్స్పెక్టర్, మహదేవపూర్ వ్యవసాయ శాఖ అధికారి హెచ్ సుప్రజ జ్యోతి, సంఘం మాజీ అధ్యక్షులు వామనరావు, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ కోట రాజబాబు, ఆకుతోట సుధాకర్, కటకం అశోక్, అడుప లక్ష్మీనారాయణ, కోట సమ్మయ్య, కలికోట ధనుంజయ్, గంజి మల్లయ్య, వేముల కిష్టయ్య, జాడి గట్టయ్య, ఆవీరినేని తిరుపతిరావు పెండ్యాల నరసింహస్వామి, ప్రభాకర్ బుర్రి శివరాజు సంఘ సెక్రెటరీ కుమ్మరి రాజబాబు సంఘ సిబ్బంది, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



అన్ని రంగాల్లో అభివృ ద్ధి చెందాలి : ఎంపీడీవో

రెండు గ్రామాలలో పెసా గ్రామ సభలు సక్సెస్

నవ తెలంగాణ,మంగపేట

గిరిజనులు ఇసుక సొసైటీల ద్వారా లభించే ఫలాలను సద్వినియోగం చేసుకొని విద్య వైద్యం వంటి అన్ని రంగాల్లో అభివృ ద్ధి చెందాలని ఎంపీడీవో బద్రు అన్నారు. శనివారం మండలంలోని మల్లూరు, చుంచుపల్లి గ్రామాలలో నిర్వహించిన పెసా గ్రామ సభలు సక్సెస్ అయ్యాయి. మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలో రిజిస్టర్డ్ ఇసుక లేబర్ కాంట్రాక్టర్ సొసైటీలలో ఇసుక రీచ్ నిర్వహణ కోసం సొసైటీని గుర్తించడం కోసం మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడెంలో మల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి పోరిక రూప్ సింగ్ ఆధ్వర్యంలో పెసా గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభ నిర్వహించాలంటే గ్రామంలోని గిరిజన ఓటర్లలో మూడవ వంతు (90)మంది హాజరు కావాలి. మల్లూరులో శనివారం నిర్వహించిన పెసా గ్రామ సభకు 130మంది హాజరయ్యారు. కోరం ఉండడంతో అధికారులు గ్రామసభను నిర్వహించారు. సొసైటీని గుర్తించడం కోసం చేతులు ఎత్తి అభిప్రాయం తెలిపే పద్ధతిలో అధికారులు ఓటింగ్ నిర్వహించారు. గ్రామంలోని సమ్మక్క సారలమ్మ ఇసుక, మొరం కాంట్రాక్ట్ సొసైటీకి ఇసుక రీచ్ నిర్వహణ భాద్యతలు అప్పగించడానికి గ్రామసభకు హాజరయిన వారందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో సభ్యుల అభిప్రాయం మేరకు శ్రీ సమ్మక్క సారలమ్మ ఇసుక, మొరం కాంట్రాక్ట్ సొసైటీకి అప్పగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



చుంచుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో పెసా గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభకు 203మంది హాజరయ్యారు. గ్రామంలోని చెంచులక్ష్మి ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఇసుక రీచ్ నిర్వహణ భాద్యతలు అప్పగించడానికి గ్రామసభకు హాజరయిన వారందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో సభ్యుల అభిప్రాయం మేరకు చెంచులక్ష్మి ఎస్టీ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీకి అప్పగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆయా గ్రామాలలో జరిగిన పెసా గ్రామసభల సందర్భంగా ఎలాంటి గొడవలు, ఆందోళనలు జరగకుండా మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్. సూరి ఆదేశాల మేరకు ట్రైనీ ఎస్సైలు బొంకూరి మహేష్, లంకదాసరి శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో పోలీసులు తగిన బందోబస్తు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో ఏటూరునాగారం ఐటీడీఏ పెసా కో ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్, మంగపేట తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ భద్రు నాయక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మల్లూరు గ్రామ ప్రత్యేక అధికారిణి తెల్లం విజయ లక్ష్మి, చుంచుపల్లి గ్రామ ప్రత్యేక అధికారి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

కావేరి జ్యోతిని అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఫస్ట్ ఏసియన్ పేరా ఒలంపిక్ త్రో బాల్ పోటీలో భారతదేశానికి బ్రాంజ్ మెడల్ సాధించిన కావేరి జ్యోతిని అభినందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మజయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుమూల పలిమెల మండల కేంద్రానికి చెందిన కావేరి జ్యోతి నిరుపేద దళిత వికలాంగురాలుని, జ్యోతి పారా ఒలంపిక్ త్రో బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచడంతో వారికి ప్రభుత్వం తరఫున సహకారాలు అందించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచించారని తెలిపారు. జ్యోతికి కాంబోడియా దేశానికి వెళ్లడానికి ప్రయాణ వసతి శిక్షణ ఖర్చులన్నీ కూడా ప్రభుత్వం ద్వారా ఇప్పించడం జరిగిందని ఆయన తెలిపారు. పారా ఒలింపిక్ త్రోబాల్ క్రీడలో తన అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన కావేరి జ్యోతి, తన విజయం ద్వారా రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలిచారని, తద్వారా మన జిల్లా కీర్తిని విశ్వవ్యాప్తం చేశారని జిల్లా కలెక్టర్ అభినందించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
ఆదివారం | మార్చి 30, 2025 | www.navatelangana.com

యువత సన్మార్గంలోకి నడవడానికి స్వచ్ఛంధ సంస్థలు కృషి చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



యువత సన్మార్గంలో నడవడానికి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని అందుకు పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మానుకోట పట్టణ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. శనివారం ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో వాకర్స్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో హరిజెంటల్ బార్ ప్రారంభోత్సవంలో సీఐ దేవేందర్ మాట్లాడారు. సమాజంలో యువత అనేక రకాల వక్కదారులు పడుతున్నారని వారిని సన్మార్గంలో పెట్టడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మత్తు మందులు, గంజాయి, తాగుడు లాంటి వ్యసనాలకు గురికాకుండా యువతను సన్మార్గంలో నడపడానికి క్రీడలు బాగా ఉపయోగపడతాయన్నారు. యువతను క్రీడల వైపు సామాజిక అవగాహన కార్యక్రమాల వైపు మళ్లించడం కోసం స్వచ్ఛంద సంస్థలు వాకర్స్ అసోసియేషన్స్ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాకర్ బి.రవీంద్రగుప్తా, బాలుర హై స్కూల్ ఇన్‌ఛార్జ్ కె.వాసుదేవ్, మున్సిపల్ అధికారి సత్యనారాయణ, వాకర్స్ కాఫీ క్లబ్ నిర్వాహకులు పరకాల రవీందర్ రెడ్డి, వంగా రామన్న గౌడ్, చౌడవరపు సుధాకర్, డాక్టర్ బి.వీరన్న, బవిరిశెట్టి నాగేశ్వరరావు, బోనగిరి గంగాధర్, ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ఆకుల రాజు, శ్రీకాంత్, ముల్లంగి మోహన్ రెడ్డిలు పాల్గొన్నారు.



బామ్ సెఫ్ కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

బామ్ సెఫ్ క్యాడర్ క్యాంపు సంబంధించిన కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలో సరయు డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన బామ్ సెఫ్ క్యాడర్ క్యాంపును విజయవంతం చేయాలని బామ్ సెఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది భూక్య సురేష్‌నాయక్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వచ్చేనెల 5వ తేదీన జరగబోయే క్యాంపుకు బామ్ సెఫ్ జాతీయ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నల్ల శ్రీధర్, ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని తెలిపారు. ఈఆవిష్కరణ కార్యక్రమంలో బామ్ సెఫ్ జిల్లా నాయకులు రహీంపాషా, యాదవ సంఘం నాయకులు నూకల సురేందర్, రెడ్డి సంఘం నాయకులు బీరం వెంకటరెడ్డి, రజక సంఘం నాయకులు ఎదునూరి వెంకన్న, జగదీశ్వర్, శ్రీనివాస్, బోడ సురేష్, కిషన్, రూప్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాకాండాకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు: సీపీఐ(ఎంఎల్)

నవతెలంగాణ-బయ్యారం:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హత్యాకాండకు తెగబడుతున్నాయని, దీనికి వ్యతిరేకంగా ఈ నెల 8వతేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శనివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం ఎదుట గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పార్టీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, యాకయ్య, తుడుం వీరభద్రం, రామగిరి భిక్షం, నేతకాని రాకేష్, ఏపూరి వీరభద్రం, మురళి, ఎస్‌కే.యాకూబ్ పాషా, శేషు, యుగంధర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎప్రిల్ 9న రాంజీ గోండ్ వర్ధంతిని నిర్వహించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణంలో శనివారం సమావేశ నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు పూనెం సందీప్ కుమార్ మాట్లాడుతూ ఎప్రిల్ 9న "రాంజీ గోండ్" 165 వ వర్ధంతిని ప్రతి ఆదివాసీ గూడెంలో నిర్వహించాలని, ఈకార్యక్రమంలో దొర, పటేల్, గ్రామస్తులు, యువతీయువకులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి మల్లెల సారయ్య, కమిటీ సభ్యులు ఈసం వెంకన్న, మంకిడి సతీష్, ఎట్టి మధులు పాల్గొన్నారు.



ఘనంగా.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు







నవతెలంగాణ-మహబూబాబాద్:

తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మహబూబాబాద్‌లో టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచందర్ రావు ఆధ్వర్యంలో జిల్లా టిడిపి ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుతారపు వెంకటనారాయణ, టిడిపి రాష్ట్ర అనల్ కార్యదర్శులు హజరయ్యారు. ఈసందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి భూక్య సునీత మంగీలాల్, టిడిపి పార్లమెంట్ హడహక్ కమిటీ సభ్యురాలు, కొండపల్లి రామచంద్రమ్మ మాజీ ఎంపీటీసీ, రాష్ట్ర మాజీ మహిళా అధికారి ప్రతినిధి పూలమాలవేశారు. అనంతరం రామచందర్ రావు జండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ పార్లమెంట్ ప్రధానకార్యదర్శి జి.రంజిత్, టిడిపి మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రెమ్ చంద్ వ్యాస్, టిడిపి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు పిట్టల రాము, మహబూబాబాద్ మండల పార్టీ అధ్యక్షులు హరికిషన్, మాజీ రైతు పార్లమెంట్ కార్యదర్శి రాంరెడ్డి, మాజీ ఎస్సీసెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఎల్లయ్య, నాయకులు రాజన్న, బద్రు, నాయకులు నరేష్, రాము నర్సింహ, మైనారిటీ నాయకులు ఇమ్రాన్, దేవేందర్‌లు పాల్గొన్నారు.

బయ్యారం: తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా శనివారం మండలంలోని గంధంపల్లి సెంటర్ లో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ నియోజక వర్గ కన్వీనర్ కొండాపల్లి రాంచందర్ రావు, రాష్ట్ర కార్యదర్శి సుతరపు వెంకటనారాయణ, పార్లమెంట్ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్, మహబూబాబాద్ మండల అధ్యక్షులు హరి కిషన్, బయ్యారం మండల అధ్యక్షులు వడ్లమూడి కోటేశ్వరరావు, బయ్యారం ఎస్టీ మండల కార్యదర్శి చాట్ల పాపారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర: తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించాలని టీడీపీ మండల అధ్యక్షుడు బైన భిక్షపతి, మాజీ ఎంపీపీ సంగని శంకర్ రావులు అన్నారు. శనివారం అవుతాపురం గ్రామంలో 43వ టీడీపీ ఆవిర్భావం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు గద్ద లింగన్న, ఆనంద్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గార్ల: తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావం దినోత్సవం వేడుకలను స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు యలమరెడ్డి కృష్ణారెడ్డి పచ్చ జెండాను ఎగురవేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో ఉన్న టిడిపి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ముల్కనూరు మాజీ సర్పంచ్ బి.రామ్‌జీనాయక్, వర్తూరి సుజ్ఞాన్ ప్రసాద్, కత్తి సత్యం, పి.రమేష్, మధులాకర్, శివాజీ, దశరథ్, ఖాసింబీ, మాధవి, యాకూబ్ తదితరులు ఉన్నారు.



స్మశాన వాటికలో మౌళిక సదుపాయాల కల్పన

నవతెలంగాణ-గార్ల:

స్థానిక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వైకుంఠధామం వద్ద, మరణించిన వారి దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జీపీ కార్యదర్శి అజ్మీర కిషన్ నాయక్ పంచాయతీ కార్మికులతో మరమ్మత్తులు చేపట్టి నీటి సౌకర్యం కల్పించారు. దహన సంస్కారాలకు వచ్చే బంధువులు, మిత్రులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్మశానవాటిక లో పరిశుభ్రత, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్మికులు ఉన్నారు.

నేడు కవి సమ్మేళనం

నవతెలంగాణ-మహబూబాబాద్

శుభోదయం సాహిత్య, సాంస్కృతిక,సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ విశ్వావసు నామ నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ ఆదివారం స్థానిక బ్యాంక్ కాలనీలోని సంస్థ కార్యాలయంలో కవి సమ్మేళనం నిర్వహించబడునని సంస్థ అధ్యక్షుడు సంకె పల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల లక్ష్మి కాంతా రావు, కోశాధికారి బొడ్డుపల్లి పాపయ్యలు తెలిపారు. కవి సమ్మేళనం అనంతరం కవులను ఘనంగా సన్మానించబడునని తెలిపారు. కావున ఆసక్తి కలిగిన కవులు, రచయితలు పాల్గొన వచ్చుని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9000245448 లో సంప్రదించాలని కోరారు.

కాంగ్రెస్ కార్యకర్తకు యుగంధర్‌రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త జినక రామూర్తి ఖమ్మంలో రోడ్డు ప్రమాదానికి గురి కాగా ఆయనకు శని వారం కాళ్లకు శస్త్ర చికిత్స జరిగింది. ఈసందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, ఆ గ్రామ మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు రామూర్తిని శివ హాస్పిటల్‌లో పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో జినక జామూర్తి, కృష్ణమూర్తి, పోలేపొంగు ఎల్లయ్య, జినక నాగరాజు, జినక వెంకటయ్య, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

బెదిరించిన కేసులో నిందితుడికి రిమాండ్

నవతెలంగాణ-పెద్దవంగర:

భూవివాదంలో అన్నను చంపుతానని బెదిరించిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గంట్లకుంట గ్రామానికి చెందిన తోడబుట్టిన అన్నదమ్ములు కొండ సమ్మయ్య, కొండ సతీష్‌ల మధ్య గత కొన్నేళ్లుగా భూవివాదాలు ఉన్నాయి. అన్న సమ్మయ్య తన భూమిని తమ్ముడు సతీష్‌కు కౌలుకు ఇచ్చి జీవనోపాధి కోసం భార్య పిల్లల తో కలిసి హైదరాబాద్‌కు వెళ్లాడు. అన్న భూమిని కాజేయాలనే నెపంతో సదరు భూమి మీదకు రాకుండా, అన్నను అడ్డుకుంటూ భయభ్రాంతులకు గురి చేస్తూ, చంపుతానని నిందితుడు బెదిరించాడు. సమ్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, తొర్రూర్ కోర్టులో హాజరుపరిచారు. విచారణ అనంతరం జడ్జి మట్టా సరిత తీర్పు మేరకు నిందితుడిని పోలీసులు రిమాండ్ కు తరలించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
ఆదివారం మార్చి 30, 2025



ఇసుక లారీల దుమ్ముతో ఇక్కట్లు

కుదురుపల్లి గ్రామస్తులు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల లారీల దుమ్ముతో ఇక్కట్లు పడుతున్నామని కుదురుపల్లి గ్రామ ప్రజలు ఆరోపించారు. రాత్రి, పగలు తేడా లేకుండా లారీల రాకపోకలతో దుమ్ము లేచి జనాలు ప్రయాణాలు చేయాలంటేనే జంకుతున్నామన్నారు. పంటలపై దుమ్ము పడి నష్టం వాటిల్లుతోందన్నారు. అనారోగ్యాల బారిన పడుతున్నామని, ఎన్నోసార్లు సంబంధిత అధికారులకు నీళ్లు కొట్టాలని చెప్పినా పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా టీజీఎండిసి అధికారులు రోడ్డు వెంట నీళ్లు కొట్టాలని లేదంటే లారీలను ఆపుతామని గ్రామస్తులు హెచ్చరించారు

కార్మిక సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్ :



భూపాలపల్లి ఏరియాలో ఉన్న కార్మిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జీఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ మీటింగ్ లో ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి తో కార్మిక సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కే టి కే 5 ఇంక్లైన్ ఫిల్టర్ బెడ్ సివిల్ పరిధిలోకి తేవాలని, అన్ని గనుల్లో కాలం తీరిన కాఫ్ లాంప్ స్థానంలో ఎక్స్రైడ్ బ్యాటరీ తో కూడిన లాంపులను తేవాల న్నారు. ఆఫీసులో, గనుల్లో కార్మికులు ఇచ్చిన రిప్రెజెంటేషన్ పరిష్కారానికి సిటిజన్ చార్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి కాలనీ, గనులలో కోతుల బెడదను నివారించాలని, కేటగిరి వారిగా ప్యానల్ లిస్టు తయారుచేసి డిస్ ప్లే చేసి అమలు చేయాలని కోరారు. కెటికె ఒసి 3 లో డస్ట్ సమస్యను పరిష్కరించాలని, ఏరియాలోని ఎస్సి,ఎస్టీ ఉద్యోగులకు రూల్స్ ఆఫ్ రిజర్వే షన్ అమలు చేసి బీసీలకు తగిన న్యాయం చేయాలన్నారు. క్వాలిటీ లేని క్యాంటీన్లను రద్దుచేసి కంపెనీ ద్వారానే నిర్వహించాలని జీఎంకు విన్నవిం చారు. సమావేశంలో జిఎం దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలపై తాను సాను కూలంగా స్పందించడం జరిగిందని రమేష్ తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి లు ఆసిఫ్ పాషా, మధుగాని విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్న

విజన్ స్కూల్

పాలేరు నవోదయ పాఠశాలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

అభినందించిన తహసీల్దార్

నవతెలంగాణ-వెంకటాపురం

ఏజెన్సీ విద్యార్థులకు విద్యను అందించడంలో విజన్ స్కూల్ ముందు వరసలో నిలుస్తుంది. దశాబ్దాల కాలంగా పట్టణ ప్రాంత విద్యార్థులకు దీటుగా ఏజెన్సీ విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయడంలో విజయం స్కూల్ కరస్పాండెంట్ బహుబలేంద్రుని వెంకట రామారావు తమ వంతు క షిని చేస్తున్నాడు. విద్యార్థిని, విద్యార్థులను పలు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్నాడు. ఇప్పటికే నవోదయ, సైనిక్, గురుకుల పాఠశాలలో విజయం స్కూల్ విద్యార్థులు సీట్లు సాధించారు. ఈ ఏడాది నవోదయ పరీక్షల్లో సైతం కందుకూరి జాహ్నవి, వేముల సాహు సాయి పాలేరు నవోదయ పాఠశాలలో ఆరో తరగతి లో అర్హత సాధించారు. పాలేరు నవోదయ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశాలకు అర్హత సాధించిన కందుకూరి జాహ్నవి, సాహుల్ సాయిని తహసిల్దార్ లక్ష్మిరాజయ్య శుక్రవారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరై వారిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఏజెన్సీ విద్యార్థులను పట్టణ విద్యార్థులతో సమానంగా పోటీ పరీక్షల్లో శిక్షణ అందిస్తూ పలు పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్న విజన్ స్కూల్ కర స్పాండెంట్ బహుపలేంద్రుని వెంకట రామారావు ఉపాధ్యాయులను అభినందించారు.



ఆశాలు, ఏఎన్ఎంలకు అవగాహన

నవతెలంగాణ -గణపురం



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఆశవర్కర్లు, ఏఎన్ఎంలకు శనివారం డాక్టర్ సాయి సుచరిత అవగాహన కల్పించారు. సికిల్ సెల్ వ్యాధి గురించి వివరించారు. ఎండల తీవ్రత ఎక్కు వగా ఉందని ఎవరు ఎండలో తిరుగ కూడద న్నారు. తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీ సుకోవాలన్నారు. సూపర్వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

ములుగు మండల ఆదరణ గ్రామీణ వైద్యుల సంఘం గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే శంకర్రావు, ఎం కృష్ణ

నవతెలంగాణ - ములుగు



గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరిం చాలని ములుగు మండల ఆదరణ గ్రామీణ వైద్యుల సం ఘం ములుగు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే శంకర్ రావు, ఏం కృష్ణ, కోశాధికారి ఏ సదానందం శనివారం కోరారు. ఆర్ఎంపి లపై గత కొన్ని సంవత్సరాలుగా దాడులు చేస్తున్నారని. ఆ దాడులను అరికట్టాలన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆర్ఎంపీ లను గుర్తించి ట్రైనింగ్ కూడా ఇచ్చాడన్నారు. ఆయన మర ణం అనంతరం ట్రైనింగ్ ఆగిపోయిందన్నారు. గత ప్రభు త్వం ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైం దన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న ఆర్ఎంపీల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఆర్ఎం పీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ లు అందజేయాలన్నారు. ఆర్ఎంపీ లపై. జరుగుతున్న దా డులను అరికట్టాలన్నారు. రోజు రోజుకు ఆర్ఎంపీ లపై దాడులు పెరిగిపోతున్నాయని. కేసులు నమోదు చేసి ఇబ్బందు లకు గురి చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీ డాక్టర్లు లేకుంటే ప్రజలు నానా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుంద న్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి. వైద్యం చేశారని. అందులో కరోనా సోకి చాలా మంది ఆర్ఎంపీ వైద్యులు కూడా మ తి చెందారన్నారు. అయినప్పటికీ వైద్య సేవలు చేస్తూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఆర్ఎంపీల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ములుగు మండల ప్రజలకు ఉగాది పండుగ, రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

లింగాల - గుండాల రోడ్డును వెంటనే పూర్తి చేయాలి

సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ -తాడ్వాయి



మండలంలోని ఏజెన్సీ దట్టమైన అడవి ప్రాంత మైన లింగాల- గుండాల రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎం) ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం లింగాల గ్రామానికి చెందిన గ్రామ స్తులు పార్టీ నాయకులతో కలిసి నాసిరకంగా కంకర పూసి వదిలేసిన(మిగిలిన) రోడ్డుపై సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుమ్మల వెం కట్ రెడ్డి మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల నుం డి పస్రా నుండి లింగాల వరకు 27 కిలోమీటర్లు రోడ్డు నిర్మించాల్సి ఉండగా 20 కిలోమీటర్లు రోడ్డు పూర్తి చేసి, 7కి.మీ. రోడ్డు నాసిరకమైన కంకర పోసి తారు పోయ కుండా అసంపూర్తిగా గాలికి వదిలేశారని, దీనివల్ల రోడ్ పై టూ వీలర్స్ గాని వెహికల్స్ పోవడానికి నాన్న ఇబ్బం దులు ఎదురవుతున్నాయన్నారు. ప్రయాణం నరకయా తనగా మారుతుంది అన్నారు. ఎన్నో కార్లు పల్టీలు కొట్టా యని, ప్రయాణికులు కాళ్లు చేతులు విరగకొట్టుకున్నా రన్నారు. ప్రయాణికులు చస్తేనే సంబంధిత అధికారులు పట్టించుకుంటారా అని ఆయన ప్రశ్నించారు? "కాంట్రాక్టర్ 20 కిలోమీటర్లు వేసిన రోడ్డుకే డబ్బులే రాలేదని, ఏడు కిలోమీటర్ల రోడ్డు నేను చేయలేనని అంటున్నాడని అన్నారు. సంబంధిత ప్రభుత్వ అధికా రులు స్పందించి మిగిలిన రోడ్డు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా లింగాల గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, లింగాలలోని) డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ నీళ్లు కూడా రావడంలేదని ఆవేదన చెందారు. వెంటనే ట్యాంకర్ ద్వారా మంచి నీరు సప్లై చేయాలని డిమాండ్ చేశారు. లింగాల గ్రామ ప్రాథమిక సమస్యలైనా రోడ్లు, మంచినీరు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఊకే నాగేశ్వరరావు, ఈక ప్రభాకర్, పాయం నారాయణ, పెనక ఉపేంద్ర, కోరం సారయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్



స్థానిక జెడ్పీహెచ్ఎస్(బాలికలు) పాఠశాలలో శనివారం సాయంత్రం ఘనంగా ముందస్తు ఉగాది దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తెలుగుదనం ఉట్టిపడేలా పాఠశాలను శుభ్రంగా మామిడి తోరణాలతో అందంగా అలం కరించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు రావడం జరిగింది . పాఠశాల లోనే ఉగాది పచ్చడి,భక్షాలను, పులిహోర తదితర పిండి వంటలు తయారు చేసుకో వడం, మర్రి ఆకులలో స్వీకరించడం జరిగింది . ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మడక మధు మాట్లాడుతూ జనవరి 1 అనేది ప్రపంచమంతా జరుపుకునే న్యూ ఇయర్ అన్నారు. కానీ మన సంప్రదాయం ప్రకారం మనం ఉగాది పండుగను నూతన సంవత్సరంగా జరుపుకోవాలని అన్నారు. ముఖ్య అతిథిగా స్థానిక తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ మాట్లాడుతూ తెలుగు పండుగల విశిష్టతను వివరించారు.ఎంఈవో బాల్నే ప్రకా ష్ బాబు హాజరై మాట్లాడుతూ ఉగాది పచ్చడిలో ఉండే షెడ్ రుషులు లను వాటి ప్రత్యేకతను వివరించారు. స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశంలో సాంప్రదాయాలతో అన్ని మతాలవారు కలిసి జరుపుకో వాలని అన్నారు. ముస్లింలకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక ఎస్సై శశాంక్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సుధారాణి, సరితా దేవి,హాలీ పాషా, శ్రీనివాస్, వసుదప్రియ,వీరేశం,సమ్మయ్య, లీలారాణి, రజిత,సాహెదా బేగం, ప్రసూన, పూర్ణిమ, దీపిక, ఆంజనేయులు పాల్గొన్నారు.



పేదల అభివృద్ధి కోసం కృషి : ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతుందని ఎమ్మెల్యే గంగ సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో 11 లక్షల విలువైన చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వమని అన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిరుపతి, దొడ్డి కిష్టయ్య, మధు వంశీక ృష?, శంకర్ గౌడ్, పులి తిరుపతిరెడ్డి, టౌన్ అధ్యక్షులకు బుర్ర లక్ష్మణ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అల్లగొండ కుమార్ గంగాధర రవీందర్, రాజమౌళి,మండల కాంగ్రెస్ నాయకులు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
ఆదివారం | మార్చి 30, 2025 | www.navatelangana.com

పవర్ డిప్లమా ఇంజనీర్స్‌చే చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-నక్కలగుట్ట

హన్మకొండ జిల్లా నక్కలగుట్ట సబ్ డివిజన్ ఆఫీస్ ఆవరణలో శనివారం తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా సీఎండీ చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంట్లో విద్యుత్ వెలుగులను వెదజిల్లినట్టు విద్యుత్ అధికారులు తమ విధి నిర్వహణలో కూడా సామాజిక కార్యక్రమాలు చేపడుతుండటం అభినందనీయమని, వేసవిలో పాదచారులకు దాహార్తిని తీర్చడానికి చలి వేంద్రాలు నెలకొల్పి వారి దాహార్తిని తీర్చుతున్నారని పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులను ప్రశంశించారు. ఈకార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్లు బి.అశోక్‌కుమార్, టి.సదర్‌లాల్, టి.మధుసూదన్ , సీజీఎంలు రవీంద్రనాథ్ , వెంకటరమణ జీఎం వేణుబాబు, హన్మకొండ ఎస్ఈ మధుసూదన్, తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ ఆసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ బీసీ రెడ్డి, ఎన్పీడీసీఎల్ సెక్రటరీ జనరల్ నార్ల సుబ్రమణేశ్వర్‌రావు, అడ్వయిజర్ జె.మధుసూదన్, అధ్యక్షులు ఎం.ఇంద్రసేనా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.నరేందర్, ఎన్పీడీసీఎల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.మల్లికార్జున్, హన్మకొండ సర్కిల్ సెక్రటరీ ఎం.అనిల్ కుమార్, ఆసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ గెజిటెడ్ హెచ్‌ఎం అవార్డు గ్రహీత రాజన్నకు సన్మానం

నవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రం వేలేరులోని జెడ్ పి హెచ్ ఎస్ లో ఆ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయ అవార్డు గ్రహీత గౌరీశెట్టి రాజన్న ఈ నెల 31న పదవి విరమణ పొందుతున్న సందర్భంగా శనివారం ఆ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వర్ అధ్యక్షతన ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల అభివద్ధి అధికారి లక్ష్మీ ప్రసన్న, మండల విద్యాశాఖ అధికారి మొగిలిచర్ల చంద్రమౌళి, జెడ్ పి హెచ్ ఎస్ పీచర కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీదేవి, జెడ్ పి హెచ్ ఎస్ వేలేరు కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ బానోతు లీలాబాయి, భీమదేవరపల్లి మండల విద్యాశాఖ అధికారి సునీత, కేజీబీవీఎస్ఓ స్రవంతి తదితరులతోపాటు కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా పదవీ విరమణ సన్మాన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు,జెడ్ పి హెచ్ ఎస్ వేలేరు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గౌరీశెట్టి రాజన్న తన వత్తిని నిబద్ధతతో,క్రమశిక్షణతో నిర్వహించి ఎంతోమంది ఉపాధ్యాయులకు ఆదర్శంగా ఉన్నారని, విద్యార్థుల అభివద్ధి తన లక్ష్యంగా 38 సంవత్సరాలు విద్యాశాఖ కు సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని నీరాజనం అందిస్తూ పూలమాలలతో శాలువాలతో సన్మానించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు పాఠశాల అభివద్ధి కషి చేసిన రాజన్న సేవలు మరువలేవని ఇదే రకమైన ప్రేమ అభిమానాన్ని భవిష్యత్తులో పాఠశాల పట్ల చూపాలని ఆకాంక్షించారు. పదవి విరమణ పొందుతున్న రాజన్న మాట్లాడుతూ తన వత్తిని బాధ్యతాయుతంగా తనకు సాధ్యమైనంత మేరకు నిర్వహించానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ వేలేరు ఉపాధ్యాయ బందం, జెడ్పిహెచ్ఎస్ వేలేరు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి మొగిలిచర్ల శ్రీనివాస్, ఐఆర్పి స్నేహలత లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరు లోని రైతు వేదిక లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ 10 చెక్కులు , సీఎం రిలీఫ్ ఫండ్ 26 చెక్కులు , మొత్తం 36 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం రోజు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దారు కోమి , ఎంపీడీవో లక్ష్మి ప్రసన్న , ఆర్ ఐ సురేందర్ , ఏ ఓ కవిత , రెవెన్యూ అధికారులు, మండల, గ్రామాల మాజీ ప్రజాప్రతినిదులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎద్దకోడెపాక ప్రాథమిక పాఠశాలలో ఉగాది వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు విద్యార్థుల ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పండగ గురించి తెలిసే విధంగా ఉగాది పచ్చడి. భక్షాలు తయారు చేసి విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామస్థులకు పంపిణి చేశారు. తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులు చిత్రాలతో రూపొందించిన కాల మానిని (క్యాలెండర్)ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మినారాయణ, కుమారస్వామి, పెద్దకోడెపాక కాంప్లెక్స్ హెచ్‌ఎం సారయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలుగుదేశం పార్టీ 43 సంవత్సరాల ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా శనివారం వరంగల్ పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ అడహక్ కమిటీ కన్వీనర్ అర్షనపల్లి విద్యాసాగర్ రావు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ వేసి ఆవిర్భావ వేడుకలను పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలమాల మహేందర్, జవ్వాజి నరేందర్, గాజుల నరేందర్, రాము, వినయ్, వెంకటేష్, రాజేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-పరకాల

పరకాల పట్టణానికి చెందిన రెండవ వార్డులో ఒంటేరు స్వరూప ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన విషయం తెలిసిందే ఆమె జ్ఞాపకార్థ 10వ రోజు కూడికను పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులకు బిఎస్పీ పట్టణ అధ్యక్షులు మడికొండ రవళి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మడికొండ ఆనంద్, ఒంటేరు మధు, ఒంటేరు మంజుల లక్ష్మణ్, మడికొండ భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ యునివర్సిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్**



నవతెలంగాణ-నయీంనగర్

జిల్లా కేంద్రములో ఉన్న కాకతీయ యునివర్సిటీ కి 1000 కోట్లు కేటాయించి యునివర్సిటీ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా 3వ మహాసభలు హనుమకొండ నగరంలోని రాంనగర్ సీతారాం ఏచూరి ప్రాంగణం సుందరయ్య భవన్ లో ప్రారంభమైన ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా దామెర కిరణ్ పాల్గొని మాట్లాడుతూ , ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రతి బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కోటార్ కమిషన్ ప్రకారం 30శాతం నిధులు కేటాయిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన, రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో కేవలం గత బడ్జెట్ తో చూసినప్పటికీ పాయింట్ టూ పర్సెంట్ మాత్రమే పెంచి ప్రభుత్వ విద్యారంగాన్ని మేము బలోపేతం చేస్తున్నాం ,ప్రతి మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్థాయిలో పాఠశాలలు ప్రారంభిస్తాం అని గొప్పలు చెప్తున్నారని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ విద్యారంగంలో విద్య బోధన చేస్తున్న అధ్యాపకులకు, బోధనేతర సిబ్బందికి నెలసరి జీతాలకు అదేవిధంగా అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు కళాశాల వసతిగహాలకు అద్దె చెందించడం లేదని, అదే విధంగా విద్యార్థులకు కావాల్సిన పాఠ్యపుస్తకాల ప్రింటింగ్ కు కూడా నిధులు సరిపోయ్యే పరిస్థితి లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్, మెస్ కాస్మోటిక్ చార్జీలు కి డబ్బులు లేని పరిస్థితి ఉందని, ఇలా అరకొరని నిధులు కేటాయిస్తూ మేము రాష్ట్ర విద్యారంగాన్ని అభివద్ధి చేస్తామంటూ గొప్పలు చెప్పుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ కి మంత్రిని నియమించకుండా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులు దోపిడీ అరికట్టకుండా, విద్య హక్కు చట్టాన్ని అమలు చేయకుండా, ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురాకుండా ఈ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు దోచుకోవడం కోసం రెడ్ కార్పొరేట్ వేసి స్వాగతం పలుకుతుందన్నారు.ఒక దిక్కు విద్యా సంవత్సరం పూర్తి కాకముందే గ్రామీణ ప్రాంతం నుండి మొదలుకొని పట్టణాల వరకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఏజెంట్లు విచ్చలవిడిగా అడ్మిషన్ కోసం విద్యార్థులు తల్లిదండ్రులకు ఆఫర్ల పేర్లతోటి యదేచ్ఛగా పేద ప్రజలను దోపిడీ చేస్తా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకుండా ఉండటం అనేది విద్యారంగం పట్ల ఎంత చింత శుద్ధితో ఉందో స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

తక్షణమే ఈ రాష్ట్రంలో జరిగే ఫీజుల దోపిడిని అరికట్టి ఫీజులు నియంత్రణ చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు .లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమస్యల పోరాటాలు నిర్వహిస్తున్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ ,మంద శ్రీకాంత్, ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ ,సూరం బిరెడ్డి ,జస్వంత్, జిల్లా సహాయ కార్యదర్శులు ఏం పరిమళ, బొచ్చు ఈశ్వర్ ,జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్ ,బొజ్జ హేమంత్ ,చెన్నూరి సాయికుమార్, మడికొండ మేఘన ,సన్నీ, అజయ్ ,మల్లేష్, పవన్ కుమార్ ,ఎండి ఈస్మైల్ ,అరుణ్ కుమార్ ,వరప్రద, నిరోష, ప్రతిమ, కావ్య, సందీప్, అఖిల్, కన్నారావు, రాజ్ కుమార్, రత్నం ,స్వాతి ,వేణు ,పథ్వి, నరేష్, వినయ్, సిద్ధార్థ ,తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ సంస్కరణల వల్లే ప్రజా పాలనకు శ్రీకారం

టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జనగామ





తెలుగుదేశం పార్టీ సంస్కరణల వల్లనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజా పాలనకు శ్రీకారం పడిందని ఆ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకులుకొత్తపల్లి సమ్మయ్య అన్నారు. శనివారం జేరిపోతుల కుమార్ అధ్యక్షతన నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యతిథిగా కొత్తపల్లి సమ్మయ్య విచ్చేసి జిల్లా కేంద్రంలో ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో నినాదంతో 29 మార్చి 1982 న తెలుగుదేశం పార్టీ తెలంగాణ గడ్డ హైదరాబాదు నడిబొడ్డున ఎన్టీఆర్ స్థాపించారని తెలిపారు. చైతన్య రథం పై సుడిగాలి పర్యటన చేసి తొమ్మిది నెలల్లో టీడీపీని అధికారంలోకి తీసుకు వచ్చారా అన్నారు. తెలుగుదేశం పార్టీ సంస్కరణల వల్లే తెలంగాణలో స్వేచ్ఛ స్వతంత్రాలు పటేల్ పట్వారి వ్యవస్థ నిర్మూలన జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ మండలిక వ్యవస్థ ద్వారా ప్రజల వద్ద పాలన, స్థానిక సంస్థలు ఎన్నికలు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనార్టీల సంక్షేమనానికి ఎన్నోసంక్షేమ పథకాలు అమలు అయ్యాయి అన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం, విద్య, వైద్యం కు అధిక ప్రాధాన్యత కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీఏ అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పర్కాల శ్రీనివాస్, ఆకుల. దుర్గాప్రసద్, రొండ్ల ఎల్ల రెడ్డి, సిరాజ్, కోర్నెపాక ఉపేందర్, కొత్తపల్లి, ఆకుల శ్రీనివాస్, సుద్దాల సురేష్, ఆంజనేయులు పాలమకుల. కుమార్ పాల్గొన్నారు.

స్టేషన్ ఘనపూర్ : నియోజక వర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ పుట్ట రజనీకాంత్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆపార్టీ జెండా ఆవిష్కరించి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి ధర్మారెడ్డి, మేకల రమేష్, ఎల్లయ్య, ఆరూరి రాజు, కలకోట రమేష్, కొట్టే దామోదర్, అశోక్ రెడ్డి, వెంకటేష్, సిద్ధిరాములు, అనిల్, నాగవల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘణపురం : సమాజమే దేవాలయం గా ప్రజల్లే దేవుళ్లు అనే నినాదంతో వచ్చి9 నెలలో నే అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం పార్టీ అని తెలుగు దేశం రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ వకోధర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో టిడిపి 43 వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి నీలం స్వామి , టీడీపీ నాయకులు లింగాల ప్రభాకర్, కోడితాల శేఖర్, ఏదునూరి శ్రీశైలం , కాముని రాము ,లక్ష్మణ్, కందుల అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.